RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in


మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 133 శుక్రవారం, జూన్ 28, 2024 పేజీలు : 4

### 'నీట్' పై ఉభయ సభలలో వాయిదా తీర్మానం పెట్టనున్న విపక్షం

న్యూఢిల్లీ: పార్లమెంట్ ఉభయ సభలలో శుక్రవారం 'నీట్' రగడపై ప్రతిపక్ష ఇండియా కూటమి వాయిదా తీర్మానం పెట్టనున్నట్లు తెలిపింది. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఇంట్లో ఇండియా కూటమి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రతిపక్షం నీట్, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, సిబిఐ, ఈడిల దుర్వినియోగం, గవర్నరు కార్యాలయం దుర్వినియోగం వంటి అంశాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ ప్రసంగంపై జరిగే చర్చలో లేవనెత్త నుంది. కాగా ప్రతిపక్షం సభ్యులు సోమవారం పార్లమెంటు కాంప్లెక్స్ లోని గాంధీ విగ్రహం వద్ద సమావేశం కానున్నారు.

## రాజదండం స్థానంలో...
# రాజ్యాంగ ప్రతిని అమర్చండి

న్యూఢిల్లీ : 18వ పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఉదయం రాష్ట్రపతిని 'రాజదండం'తో ఉపరాష్ట్రపతి, లోక్‌సభ స్పీకర్, ప్రధాని మోడీ పార్లమెంట్ లోకి స్వాగతం పలికారు. అయితే లోక్‌సభలో రాజదండాన్ని స్పీకర్ చైర్ పక్కన గోడకు అమర్చడంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. రాజదండానికి ఉన్న ప్రాముఖ్యత ఏమిటని ప్రశ్నించాయి. ఈ క్రమంలో రాజదండం స్థానంలో రాజ్యాంగ ప్రతిని అమర్చాలని సమాజ్‌వాది పార్టీ ఎంపీ ఆర్‌కె చౌదరి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. 'దేశంలో ప్రజాస్వామ్యం కోసం రాజ్యాంగాన్ని తయారు చేసుకున్నాం. ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం ఒక చిహ్నం. బీజేపీ గత ప్రభుత్వంలో రాజదండాన్ని స్పీకర్ చైర్‌కు పక్కన గోడకు అమర్చారు. సెంగోల్ అనే తమిళ పదం నుంచి వచ్చింది. సెంగోల్ అర్థం దండం. రాజదందం అంటే రాజు చేతి కర్ర. మనం రాజరిక పాలన నుంచి ఎప్పుడో విముక్తులం అయ్యాం. ప్రస్తుతం ఓటు అర్హత కలిగి ఉన్న స్త్రీ పురుషులు ఓటువేసే ప్రభుత్వాన్నే ఎన్నుకుంటారు. దేశంలో పాలన రాజ్యాంగంతో నడవాలా? లేదా రాజదండంతో నడవాలా? రాజదండం స్థానంలో రాజ్యాంగాన్ని అమర్చి, రాజ్యాంగాన్ని




రక్షించండి' అని ఆయన స్పీకర్‌కు రాసిన లేఖలో ప్రస్తావించారు. సెంగోల్‌పై విపక్షాలు చేస్తున్న విమర్శలకు బీజేపీ కౌంటర్ ఇచ్చింది. సమాజ్ వాదీ పార్టీ గతంలో రామచరిత్ మానస్‌పై విమర్శలు గుప్పించింది. ఇప్పుడు భారతీయ సంస్కృతిలో, ముఖ్యంగా తమిళ సంస్కృతిలో భాగమైన సెంగోల్‌పై విమర్శలు చేస్తోంది. సమాజ్‌వాదీ పార్టీ సెంగోల్‌ను అవమానించడాన్ని డిఎంకెపార్టీ సమర్థిస్తుందో లేదో స్పష్టం చేయాలని విపక్షాల విమర్శలను బీజేపీ తిప్పికొట్టింది. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దీనిపై స్పందిస్తూ సమాజ్‌వాది పార్టీ మనదేశ చరిత్ర, తమిళ సంస్కృతిని అగౌరవపరిచిందన్నారు. ఇండియా కూటమికి భారతీయ చరిత్ర పట్ల ఏమాత్రం గౌరవం లేదన్నారు.

## మార్కుల గణనపై ఎన్‌టీఏకు...
# సుప్రీం కోర్టు నోటీసులు

న్యూఢిల్లీ: నీట్ యూజీ 2024లో అవకతవకలపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఎన్‌టీఏ ( నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) కు గురువారం నోటీసులు జారీ చేసింది. జులై 8 వ తేదీలోగా దీనికి తగిన సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. నీట్ యూజీ 2024 పై వచ్చిన మిగిలిన పిటిషన్లతో కలిపి అదే రోజు విచారణ చేపడతామని పేర్కొంది. నీట్ యూజీ 2024 మార్కుల గణనలో ఇష్టారీతిన వ్యవహరించారంటూ పిటిషన్‌ను ఓ లెర్నింగ్ యాప్ దాఖలు చేసింది. మెడికల్ పరీక్షకు హాజరైన చాలామంది ఓఎంఆర్ షీట్లను పొందలేదని పేర్కొంది. దీనిపై గురువారం జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టీ బెంచ్ గురువారం వాదనలను ఆలకించింది. "ఒఎంఆర్ షీటు ఇవ్వడానికి ఏదైనా టైమ్‌లైన్‌ను మీరు పెట్టుకొన్నారేమో తెలియజేయండి. దీనిపై ఎన్‌టీఏను స్పందించనీయండి " అని బెంచ్ పేర్కొంది. సంబంధిత పార్టీలు ఈ అంశంపై జులై 8 వ తేదీ లోగా వివరణలు పంపాలని ఆదేశించింది. అదే సమయంలో కోచింగ్ సెంటర్లు పిటిషన్లు దాఖలు చేయడాన్ని కూడా న్యాయస్థానం ప్రశ్నించింది. "ఇది కోచింగ్ సెంటర్ల వైపు నుంచి వచ్చిన 32 వ పిటిషన్. ఇందులో మీ ప్రాథమిక హక్కులకు ఏం ఉల్లంఘన జరిగింది ? ఈ అంశంలో వారు పోషించడానికి ఏ పాత్ర కనిపించడం లేదు. చెప్పిన సేవలు అందించడంతోనే వారి పాత్ర ముగుస్తుంది. కేంద్రం చేయాల్సిన పనులను వారు చూడాల్సిన అవసరం లేదు " అని పేర్కొంది. ఓవైపు సుప్రీంలో విచారణ జరుగుతుండగా, మరోవైపు సీబీఐ దర్యాప్తు



జోరందుకుంది. నీట్ లీకులకు సంబంధించిన పలు అనుబంధ కేసులను పరిశీలిస్తోంది. ఈ కేసులు దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఉన్నాయి. ఇప్పటికే ఈ పరీక్షలో అవకతవకలకు సంబంధించి పలువురిని అరెస్ట్ చేశారు.

## కేజ్రీవాల్ అరెస్టుపై...
# ఆప్ ఎంపీల నిరసన

న్యూఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ఎంపీలు గురువారం పార్లమెంట్ వెలుపల నిరసన తెలియచేశారు. ఇది దర్యాప్తు సంస్థలను పూర్తిగా దుర్వినియోగం చేయడమేనని వారు ఆరోపించారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో అరెస్టయిన కేజ్రీవాల్ బెయిల్ కోరుతూ దాఖలు చేసుకున్న పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారిస్తున్న సమయంలో ఆయనను సిబిఐ అరెస్టు చేసింది. కాగా..అంతకుముందు పార్లమెంట్ ఉభయ సభలలో ఆప్ ఎంపీలు రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించారు. రాష్ట్రపతి అంటే తమకు ఎనలేని గౌరవమని, అయితే ప్రభుత్వం రాసిన ఉపన్యాసాన్ని రాష్ట్రపతి చదువుతున్నందున తాము ఉపన్యాసాన్ని బహిస్కరిస్తున్నామని వారు తెలిపారు.




## జల్ జీవన్ మిషన్ పథకానికి మ్యాచింగ్ గ్రాంట్...
# అధికారులకు పవన్ ఆదేశం

విజయవాడ: జల్‌జీవన్ మిషన్‌లాంటి కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ వివరాలు ఇవ్వాలని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం ఈ పథకం నిధులను వినియోగించుకోలేకపోయిందని వ్యాఖ్యానించారు. గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో ఆయన నేడు సమీక్ష నిర్వహించారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమావేశమైన డిప్యూటీ సీఎం.. తాగునీటి సరఫరాలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల డయేరియా కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. తాగు నీటి సౌకర్యం లేని గ్రామాలపై దృష్టి పెట్టాలని, జల్‌జీవన్ మిషన్ పథకం నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.





## నేడు సీఎం రేవంత్ వరంగల్ పర్యటన
# మంత్రి కొండా సురేఖ సమీక్ష

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రానికి రెండో రాజధానిగా వరంగల్ నగరాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి కార్యకలాపాలు సాగిస్తున్నారని మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు చేశారు. నేడు సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనకు వస్తున్నందున మంత్రి సురేఖ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. నేడు మధ్యాహ్నం ఒంటిగంటకు రేవంత్ రెడ్డి వరంగల్ టెక్స్ టైల్ పార్క్ చేరుకుంటారని తెలిపారు. వరంగల్‌లో పరిశ్రమల స్థాపన, ఉపాధి కల్పనపై అధికారులతో సీఎం సమీక్షిస్తారని తెలిపారు. వరంగల్‌లో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని కూడా రేవంత్ రెడ్డి సందర్శిస్తారని కొండా సురేఖ తెలిపారు. అటు హన్మకొండ కలెక్టరెట్ పరిధిలో కూడా వివిధ పనులపై రేవంత్ రెడ్డి రివ్యూ చేస్తారని వెల్లడించారు. హన్మకొండ అభివృద్ధి పనులపై, వరంగల్ మాస్టర్ ప్లాన్ అంశంపై రేవంత్ రెడ్డి అధికారులతో చర్చిస్తారని చెప్పారు. గత ప్రభుత్వ హాయాంలో ఉన్న మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనలు సొంత ఎజెండాతో చేసినదని.. దాన్ని మార్చాల్సి ఉందని అన్నారు. మరో 3 నెలల కాలవ్యవధిలో వరంగల్ మాస్టర్ ప్లాన్ తయారు చేస్తామని చెప్పారు. స్మార్ట్ సిటీ పనుల అంశంపై కూడా చర్చ ఉంటుందని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అంశం చర్చిస్తామని మంత్రి తెలిపారు. నేడు వరంగల్, హనుమకొండ జిల్లాల్లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి సీఎంకు నివేదించాల్సిన పలు అంశాలపై సమావేశంలో చర్చించారు.

## ప్రపంచ వృద్ధిలో 15 శాతం భాగస్వామ్యం
# భారత్ దే



ఢిల్లీ: ప్రపంచ వృద్ధిలో భారత్ 15 శాతం భాగస్వామ్యం అవుతోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ తెలిపారు. ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ ప్రసంగించారు. కొత్తగా ఎన్నికైన సభ్యులకు ఆమె అభినందనలు తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని గెలిచి సభకు ఎన్నికయ్యారని, దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తారని ఆశిస్తున్నామన్నారు. ఆర్థిక భరోసా కోసం నేరుగా రైతుల ఖాతాల్లోనే నగదు జమ చేస్తున్నామని, చిన్న, సన్నకారు రైతుల కోసం పిఎం సమ్మాన్ నిధి తీసుకొచ్చామని, ప్రజా సంక్షేమ కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చామని స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతున్నాయని, గ్రీన్ ఎనర్జీ సాధన దిశగా ప్రభుత్వం పని చేస్తోందని, ఆర్గానిక్ ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ పెరిగిందని, ప్రపంచ వ్యాప్త డిమాండ్ మేరకు భారత్ ఉత్పత్తులను అందిస్తోందన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్ ట్రయల్ రన్
# విజయవంతం

కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీతారామ ప్రాజెక్ట్ ట్రయల్ రన్ విజయవంతం అయింది. బి.జి కొత్తూరు వద్ద మొదటి లిఫ్ట్ ట్రయల్ రన్ చేసినప్పుడు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పంప్ హౌస్ ను పరిశీలించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లాలకు నీరందనుంది. వైరా లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను వైరా రిజర్వాయరుకు నీరు పారుతున్నాయి. ఈ ప్రాజెక్టు 10 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించనుంది. ఖమ్మం జిల్లాలో 4లక్షల ఎకరాలు, భద్రాద్రి జిల్లాలో 3 లక్షల ఎకరాలు, మహబూబాబాద్ జిల్లాలో 2.5 లక్షల ఎకరాలకు సాగు నీరు అందనుంది. మరోవైపు నేడు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల కొత్తగూడెంలో పర్యటించారు.



## సంపాదకీయం

# మహిళోద్ధారకుడు సాహు మహారాజ్...!

భారతదేశ చరిత్రలో దళిత, బహుజనులను విముక్తి చేయడానికి సైద్ధాంతికంగా, పాలనాపరంగా మహాత్మ జ్యోతిబాపూలే, ఛత్రపతి శివాజీల వారసుడిగా కృషి చేసిన మహనీయుడు ఛత్రపతి సాహుమహారాజ్. 1874 జూన్ 26న జన్మించిన యశ్వంతరావు ఘాట్గేనే ఆ తర్వాత కాలంలో సాహు మహారాజ్‌గా ప్రసిద్ది చెందాడు. ఘాట్గేలు మహారాష్ట్రలో వెనుకబడిన తరగతుల (ఓబీసీ)కి చెంది, వ్యవసాయం చేసుకొని జీవించే "కున్బీ" కాపు కులం. ఛత్రపతి శివాజీ స్థాపించిన మరాఠ సామ్రాజ్యంలోని కొల్హాపూర్ రాజ్యంలో వారసులు లేకుంటే శివాజీ నాలుగవ భార్య రాణి ఆనందబాయి తన బంధువుల అబ్బాయిని దత్తపుత్రుడిగా స్వీకరిస్తుంది. ఆ అబ్బాయే యశ్వంత్‌రావు ఘాట్గే. ఆ అబ్బాయికే ముద్దుగా 'సాహు' అని పేరు పెట్టుకున్నది. తను సింహాసనం అధిష్టించే నాటికి తన రాజ్యంలో అన్ని రంగాల్లో బ్రాహ్మణులు నిండిపోవడం చూసిన సాహు బ్రాహ్మణేతరులని ఉన్నత ఉద్యోగాల్లోకి తెస్తే తప్ప వారి సామాజిక హెూదాలో, జీవితాల్లో మార్పు రాదని భావించి వారికి స్కూల్స్, హాస్టల్స్ ప్రారంభించి విద్యని ఉద్యమంగా నడిపాడు. కొల్హాపూర్ పట్టణంలో అన్ని కులాల వారికి హాస్టల్స్ నిర్మించిండు. ప్రతి గ్రామంలో కనీసం ఒక ప్రాథమిక పాఠశాల నేర్పరచి అందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యనందించాడు. పాఠశాలలకు స్వంత భవనాలు ఏర్పడే వరకు గ్రామాల్లోని ఆలయాలను, చావడీలను పాఠశాలలుగా వాడాలనీ, గ్రామంలో ఏ కులస్తులు మెజారిటీగా ఉన్నారో ఆ కులపు వ్యక్తినే ఉపాధ్యాయుడిగా నియమించాడు. వ్యవసాయం ఇతర వత్తులు చేసే వయోజనుల కోసం రాత్రి పాఠశాలలు ఏర్పరచాడు. గ్రామ పరిపాలన రంగంలో వంశపారంపర్యంగా వచ్చే ముఖ్యులైన పటేల్ (పాటిల్), పట్వారీ (కులకర్ణి) వ్యవస్థని 1918లో రద్దు చేశారు. ఉపాధ్యాయులుగా కూడా వారసత్వంగా పని చేయడాన్ని రద్దు చేశారు. 1919, సెప్టెంబర్ 6న అంటరానితనం పాటించడం నేరమని ప్రకటించారు. 1920 మే 3న వెట్టిచాకిరి వ్యవస్థని రద్దు చేస్తూ చట్టం చేశారు. 1920 ఏప్రిల్ 15న నాసిక్‌లో అంబేద్కర్ ఆయన మిత్రులు అంటరాని వారి కోసం ఒక హాస్టల్ కట్టాలనుకుంటే ఆ కార్యక్రమ ప్రారంభోత్సవానికి హాజరై ఐదు వేల రూపాయలు ఇచ్చారు. 1920లో అంబేద్కర్ ఇంగ్లాండ్ వెళ్లి చదువుకునేందుకు ఆర్థిక సహాయం చేశాడు. అంబేద్కర్ విదేశాల్లో ఉన్నంత కాలం 'మూక్ నాయక్' పత్రిక నిర్వహణకి సాహు మహారాజ్ ఆర్థిక సహాయం చేశారు. పితృస్వామ్య, కుల, మత వ్యవస్థల వల్ల స్త్రీల మీద జరుగుతున్న అమానుషాలని గ్రహించిన సాహు మొదట తన భార్య లక్ష్మీబాయికి యూరోపియన్ టీచర్ల ద్వారా ఆధునిక విద్యను చెప్పించారు. సంగీతంలో, చిత్రలేఖనంలో, ఎంబ్రాయిడరీలో శిక్షణ ఇప్పించారు. కొల్హాపూర్ సంస్థానంలో బాలికల కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ప్రారంభించారు. ఉన్నత విద్యలోకి బాలికలను ప్రోత్సహించేందుకు ఉపకారవేతనాలు, ప్రోత్సాహక బహుమతులు ఏర్పాటు చేశారు. కొల్హాపూర్ రాజారాం కాలేజీలో బాలికలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశారు. వెనుకబడిన ఆడపిల్లలకు ఉచిత భోజన, వసతి సదుపాయాలు కల్పించారు. 1919 జూన్‌లో బాల్య వివాహాల రద్దు చట్టం వచ్చింది. 1919 జూలై 12న కులాంతర, వర్ణాంతర వివాహాలను చట్టబద్ధం చేస్తూ చట్టం తెచ్చిన 'కొల్హాపూర్ స్పెషల్ మ్యారేజీ యాక్ట్ - 1918' ప్రకారం ఎందరో యువతీ యువకులు తమకు నచ్చిన భాగస్వామ్యులను ఎన్నుకున్నారు. విడాకులు మంజూరు చేయడంలో స్త్రీల నిర్ణయానికే ప్రాధాన్యతనిస్తూ 1919 ఆగస్టు 2న ప్రకటించిన విడాకుల చట్టం, స్పెషల్ మ్యారేజీ యాక్ట్ అప్పట్లో దేశంలో సంచలనం సష్టించాయి. 1920 జనవరి 17న జోగిని, దేవదాసీ వ్యస్థను రద్దు చేశారు. ప్రభుత్వం తరపున దేవదాసీల పునరావాసానికి చర్యలు తీసుకున్నారు. 1918లో తన రాజ్యంలో వడ్డీ వ్యాపారాన్ని పూర్తిగా నిషేధిస్తూ సహకార సంఘాలని ఏర్పాటు చేశారు. అలాగే తన కొల్హాపూర్ సంస్థానంలోని మున్సిపాలిటీకి ఒక మాదిగ యువకున్ని మేయర్‌గా చేసిన ఘనత ఆయనకే దక్కింది. మహారాజుగా అనేక సంస్కరణలు తీసుకొచ్చిన రిజర్వేషన్ల పితామహుడు సాహు మహారాజ్ 1922 మే 6న మరణించారు. అంబేద్కర్ విదేశాల్లో ఉన్నంత కాలం 'మూక్ నాయక్' పత్రిక నిర్వహణకి సాహు మహారాజ్ ఆర్థిక సహాయం చేశారు. పితృస్వామ్య, కుల, మత వ్యవస్థల వల్ల స్త్రీల మీద జరుగుతున్న అమానుషాలని గ్రహించిన సాహు మొదట తన భార్య లక్ష్మీబాయికి యూరోపియన్ టీచర్ల ద్వారా ఆధునిక విద్యను చెప్పించారు. సంగీతంలో, చిత్రలేఖనంలో, ఎంబ్రాయిడరీలో శిక్షణ ఇప్పించారు. కొల్హాపూర్ సంస్థానంలో బాలికల కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ప్రారంభించారు. ఉన్నత విద్యలోకి బాలికలను ప్రోత్సహించేందుకు ఉపకారవేతనాలు, ప్రోత్సాహక బహుమతులు ఏర్పాటు చేశారు.

## నీటి వనరుల వివరాలను జియో ట్యాగింగ్ చేయాలి

**హైదరాబాద్:** కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ డాక్టర్ రాజీవ్ గౌబా గురువారం జలశక్తి అభియాన్పై అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల నిర్వాహకులు, కేంద్ర మంత్రిత్వ శాఖల కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి వనరుల వినియోగం కోసం శాస్త్రీయ ప్రణాళికలను రూపొందించాలని, వనరుల వివరాలను జియో ట్యాగింగ్ చేయాలని అన్నారు. అందుబాటులో ఉన్న అన్ని నీటి వనరుల వివరాలను కూడా సిద్ధం చేయాలని అన్నారు. ఉపాధి హామి పథకం, కాంపా, ఫైనాన్స్ కమిషన్ తదితర పథకాల కింద లభించే నిధులను నీటి సంరక్షణ కార్యక్రమాలకు వినియోగించుకోవచ్చని సూచించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా గతేడాది అమృత్ సరోవర్ కార్యక్రమం కింద 75 వేలకు పైగా కొత్త నీటి వనరులను నిర్మించినందుకు ప్రధాన కార్యదర్శులను ఆయన అభినందించారు.

ఈ సంవత్సరం నారీ శక్తి సే జలశక్తి అభియాన్ ఇతివృత్తంగా మహిళా స్వయం సహాయక సంఘాలను భాగస్వాములను చేసి నీటి నిర్వహణలో వారికి శిక్షణ ఇవ్వాలని కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి రాష్ట్రాలను కోరారు. నీటి వినియోగంపై నిర్ణయం తీసుకోవడంలో మహిళల పాత్ర పెరగాల్సిన అవసరాన్ని ఆయన పునరుద్ఘాటించారు.

గ్రామీణ, పట్టణ నీటి సరఫరా కోసం రాష్ట్రాలు సమగ్ర ాడఓ విధానాన్ని రూపొందించాలని ఆయన కోరారు. సరైన క్లోరినైజేషన్ చేసి నాణ్యమైన తాగునీటి సరఫరా జరిగేలా చూడాలని అన్నారు. వర్షపు నీటి సంరక్షణ నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలని, పట్టణ ప్రాంతాల్లోని నీటి వనరుల ఆక్రమణలపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.

నీటి వనరులకు ఆధారమైన చెరువులు, కుంటలలో పూడిక తీయటం, శుభ్రపరచడం, భూగర్భజలాల రీఛార్జ్ కోసం పాడుబడిన బోర్వెల్లను పునరుద్ధరించడం, నీటి వనరులను జియో ట్యాగింగ్ చేయడం, పరీవాహక ప్రాంతాలలో అటవీ పెంపకం, చిన్న నదుల పునరుజ్జీవనం వంటివి జలశక్తి అభియాన్లో ప్రధానమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఇరిగేషన్ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జూలై 4న కేబినెట్ విస్తరణ



**హైదరాబాద్:** తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైందా అంటే అవుననే అంటున్నారు కాంగ్రెస్ నేతలు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర మంత్రులను కలుస్తూనే.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో మార్పులు చేర్పులపై అధిష్టానంతో చర్చిస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీతో సమావేశమైన రేవంత్‌రెడ్డి నూతన టీపీసీసీ అధ్యక్షుడి ఎంపిక, రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణపై చర్చించినట్లు తెలుస్తోందితెలంగాణ మంత్రివర్గ విస్తరణ ప్రక్రియ వేగవంతమైంది. రాష్ట్రంలో 18 మంది మంత్రులకు అవకాశం ఉండగా ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డితోపాటు 11 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. మరో ఆరుగురికి మంత్రివర్గంలో అవకాశం దక్కనుంది. ఈమేరకు అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు సమాచారం. దీంతో మంత్రి పదవుల కోసం సీనియర్లు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తెలంగాణలో ఆరు మంత్రి పదవులతోపాటు 37 నామినేటెడ్ పదవుల భర్తీకి కూడా సీఎం రేవంత్‌రెడ్డి కసరత్తు చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందే కొన్ని నామినేటెడ్ పదవులు భర్తీ చేశారు. అయితే వీటిపై కొందరు మంత్రుల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పార్టీ కోసం కష్టపడే వారికి పదవులు ఇచ్చే అవకాశం ఉంది. ఒకటి రెండు రోజుల్లో నామినేటెడ్ పదవుల ఎంపిక ప్రక్రియ పూర్తవుతుందని తెలుస్తోంది. ఇక ఆరు మంత్రి పదవుల్లో రెండు రెడ్డి సామాజిక వర్గానికి, రెండు బీసీలకు, ఒకటి లంబాడీలకు, మరొకటి మైనారిటీలకు ఇస్తారని తెలుస్తోంది. ఆరు పదవుల్లో హోం, విద్య, కార్మిక , మున్సిపల్ కీలకంగా ఉన్నాయి. ఇందులో హోం శాఖను నిజామాబాద్‌కు చెందిన సుదర్శన్‌రెడ్డికి ఇస్తారని సమాచారం. ఇదిలా ఉండగా మంత్రి పదవులు ఆశిస్తున్న పలువురు ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవులు ఆశిస్తున్నారు. ఈమేరకు అధిష్టానం ఆశీస్సుల కోసం ప్రయత్నిస్తున్నారు. నలుగురూ రెడ్డి సామాజికవర్గానికి చెందినవారే కావడం గమనార్హం. ఇందులో ఇద్దరికి మంత్రి పదవులు, ఒకరికి డిప్యూటీ స్పీకర్ పదవి, మరొకరికి ప్రభుత్వ చీఫ్ విప్ పదవి వరించే అవకాశం ఉంది. మంత్రి పదవుల ఎంపికలో సామాజికవర్గాల సమీకరణే కీలకం కానుంది. రెడ్డి సామాజికవర్గం నుంచి పోటీ ఎక్కువగా ఉండగా, బీసీలు కూడా ఎక్కువగానే పదవులు ఆశిస్తున్నారు. మరోవైపు వెలమ సామాజిక వర్గం కోటా ఇప్పటికే భర్తీ కాగా, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి మంత్రి పదవి ఆశిస్తున్నారు. ఆయనకు సామాజికవర్గమే అడ్డుగా మారుతోంది.

## శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో నిజాయితీ చాటుకున్న విజిలెన్స్ సిబ్బంది

**తిరుపతి:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో విజిలెన్స్ సిబ్బంది తమ నిజాయితీని చాటుకున్నారు. పర్సు పోగొట్టుకొని ఆందోళనలో ఉన్న భక్తులకు పర్సును అందజేసి ఊరటను కలిగించారు. వివరాల్లోకెళితే కర్ణాటక రాష్ట్రం ములభాగల్ కి చెందిన జమున తన కుటుంబ సభ్యులతో కలిసి గురువారం శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనానికి వచ్చారు. దర్శనానంతరం ప్రసాదం అందజేసే క్యూలైన్లో ఆమె మనీ పర్స్ పోగొట్టుకున్నారు. ఈ విషయాన్ని గ్రహించిన భక్తులు ఆందోళనకు లోనయ్యారు. ఈ నేపథ్యంలో క్యూ లైన్ లో దొరికిన పర్సును విజిలెన్స్ అధికారులు ఆలయ సూపరింటెండెంట్ మధు దృష్టికి తీసుకొచ్చారు. పర్సులోని గుర్తింపు కార్డు ఆధారంగా మైక్ సెట్ ద్వారా అనౌన్స్మెంట్ చేయగా భక్తులు సూపరింటెండెంట్ కార్యాలయం చేరుకున్నారు.

# ఆర్టీసీలో డిజిటల్ పేమెంట్స్



**హైదరాబాద్, జూన్ :** సికింద్రాబాద్ వెళ్లాల్సిన శ్రీనివాస్ హయత్‌నగర్‌లో బస్ ఎక్కాడు. కండాక్టర్ టికెట్ కొట్టి ఇచ్చాడు. 40 రూపాయలు ఇవ్వమని చెప్పాడు. శ్రీనివాస్ మెల్లిగా ఐదు వందల రూపాయల నోట్ తీసి కండాక్టర్ చేతిలో పెట్టాడు. అసలే ఫస్ట్ ట్రిప్ కావడంతో చిల్లర లేదని చెప్పి టికెట్‌పై 460 అని రాసి ఇచ్చాడు. ఫోన్ చూస్తూ తను దిగాల్సిన స్టాప్‌లో దిగిపోయాడు. 460 రూపాయలు మర్చిపోయాడు. 40 రూపాయలు చిల్లర లేనందుకు శ్రీనివాస్‌కు 460 చెల్లించుకోవాల్సి వచ్చింది. ఇది ఒక్క శ్రీనివాస్ అనుభవమే కాదు. మీరు హైదరాబాద్‌లో ఉండి ఉంటే కచ్చితంగా ఇలాంటి అనుభవాన్ని ఫేస్ చేసి ఉంటారు. ఆ కండాక్టర్ మంచి వాడు కాబట్టి చీటీపీ రాసి ఇచ్చాడు. వేరే వాళ్లు అయితే ఏకంగా వాగ్వాదమే పెట్టుకుంటారు. చిల్లర ఎక్కడి నుంచి తీసుకురావాలని చిర్రుబుర్రులాడుతారు. ఇప్పుడు అలాంటి వాటికి అవకాశం లేకుండా చేస్తోంది తెలంగాణ ఆర్టీసీ. హైదరాబాద్ సిటీ బస్‌లలో డిజిటల్ పేమెంట్స్ తీసుకురానుంది. ప్రయోగాత్మకంగా నిర్వహించిన ప్రక్రియ విజయవంతం కావడంతో ఇప్పుడు మరికొన్ని రూట్‌లలో ప్రవేశ పెట్టాలని భావిస్తోంది. ఆర్టీసీ బస్‌లలో ప్రయాణించే వాళ్లకు చిల్లర బాధ అంతా ఇంతా కాదు. డిజిటల్ చెల్లింపులు వచ్చాక బయట చిల్లర దొరకడమే కష్టంగా మారిపోయింది. ఏటీఎంకు వెళ్లినా అక్కడ కూడ వంద, 200, 500 నోట్‌లే వస్తున్నాయి. దీంతో బస్ ఎక్కే వాళ్ల వద్ద చిల్లర కనిపించడం చాలా అరుదు. దీంతో నిత్యం ఆర్టీసీ సిబ్బందితో వివాదాలు నడుస్తూనే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితిని గమనించిన తెలంగాణ ఆర్టీసీ డిజిటల్ చెల్లింపుల ప్రక్రియను బండ్లగూడ డిపోలో పైలట్ ప్రాజెక్టుగా ప్రవేశపెట్టింది. ఇది విజయవంతం కావడంతో డిజిటల్ చెల్లింపుల ప్రక్రియను మిగతా ప్రాంతాలకు విస్తరించాలని చూస్తోంది. బండ్లగూడలోని 70 బసుల్లో ఫోన్‌పై, గూగుల్‌పే, పేటీఎం, డెబిట్ కార్డు, క్రెడిట్‌కార్డు ఉంటే టికెట్ తీసుకోవచ్చు. సుమారు నెల రోజుల నుంచి విజయవంతంగా నడుస్తుందీ ప్రక్రియ. బండ్లగూడ డిపో బసుల్లో డిజిటల్ చెల్లింపుతో టికెట్ తీసుకోవడంలో ఉన్న లోపాలు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రయాణికుల ఇబ్బందులు, టికెట్ ఇవ్వడానికి చెల్లింపులకు ఎంత టైం పడుతుంది ఇలా అన్నింటినీ పరిశీలించింది ఆర్టీసి. పెద్దగా సాంకేతిక సమస్యలు తలెత్తలేదని గ్రహించి మిగతా ప్రాంతాలకు విస్తరించాలని ఆలోచనలో ఉంది ఆర్టీసీ. గ్రేటర్ పరిధిలో ఉన్న దాదాపు 2900 బస్సుల్లో ఈ డిజిటల్ చెల్లింపు ప్రక్రియను త్వరలోనే ప్రవేశ పెట్టనున్నారు. దీని వల్ల 15 లక్షల మందికిపైగా ప్రయాణికులకు మేలు జరుగుతుందని సిబ్బందిపై చిల్లర ఒత్తిడి తగ్గుతుందని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు.


# పాపం... సంజయ్... ఒంటరేనా



**కరీంనగర్, జూన్** జీవన్ రెడ్డికి తెలియకుండా కాంగ్రెస్ కండువా కప్పుకున్న డాక్టర్ సంజయ్ విషయంలో జగిత్యాల కాంగ్రెస్ శ్రేణులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక నాయకత్వంతో సంబంధం లేకుండా జాయిన్ చేసుకోవడంతోపాటు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తాము ఎదుర్కొన్న కేసుల పరంపర గురించి కూడా వారంతా బాధపడుతున్నారు. అప్పుడు తమను ముప్పు తిప్పలు పెట్టాడానికి కారణమైన ఎమ్మెల్యే సంజయ్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకోవడం సరైన నిర్ణయం కాదని జగిత్యాల కాంగ్రెస్ నాయకులు కుండబద్దలు కొడుతున్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఏకంగా తన పదవికి రాజీనామా చేసేందుకే సిద్ధమయ్యారు. దీంతో డాక్టర్ సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటికీ జగిత్యాల ద్వితీయ శ్రేణి నాయకులతో కలిసి పనిచేసే అవకాశం ఉంటుందా అన్నదే అంతు చిక్కని ప్రశ్న. సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆయన నాయకత్వంలో పార్టీలో కొనసాగేందుకు ఆసక్తి చూపుతారా లేక.. అంటీ ముట్టనట్టుగా వ్యవహరిస్తారా అన్న చర్చ సాగుతోంది. మరోవైపున దశాబ్దానికి పైగా అనుబంధం పెనవేసుకున్న బీఆర్ఎస్ పార్టీలోనూ సంజయ్‌కి అనుకూలంగా ఉండే సెకండ్ క్యాడర్ లేకుండా పోయింది. తాను కాంగ్రెస్ పార్టీలో చేరినందున తనతో కలిసి నడిచేందుకు రావాలని డాక్టర్ సంజయ్ నుండి ఆహ్వానాలు అందుతున్నా సుముఖత వ్యక్తం చేస్తున్న వారే కరువైనట్టుగా సమాచారం. అధికార కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినట్టయితే బావుంటుదని ఆయన సముదాయించి చెప్తున్నప్పటికీ, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో పాటు ఇతర నాయకులు పార్టీ మారేందుకు మాత్రం సానుకూలత వ్యక్తం చే?యడం లేదని తెలుస్తోంది. జగిత్యాలలో ప్రస్తుతం నెలకొన్న పరిణామాలను గమనిస్తే మాత్రం పూర్వ పార్టీకి చెందిన వారే అయినా.. జాయిన్ అయిన పార్టీకి చెందిన వారే అయినా కూడా సిట్టింగ్ ఎమ్మెల్యేతో కలిసి వచ్చే అవకాశాలైతే కనిపించడం లేదు. ప్రస్తుతం స్థానికంగా నెలకొన్న పరిణామాలు మాత్రం సంజయ్‌ని ఒంటరిని చేసినట్టుగానే కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ నాయకులు కలిసి రాక.. కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతించే పరిస్థితి లేకపోయిన తీరును ఆయన ఎలా అధిగమిస్తారన్నదే మిస్టరీగా మారింది..!

## మారుతున్న రైతు భరోసా రూల్స్...సగం మందికే పెట్టుబడి

**హైదరాబాద్, జూన్ :** రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే ఖరీఫ్ సాగు మొదలైంది. పెట్టుబడి కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. అయితే గత ప్రభుత్వంలా కాకుండా ఈసారి అర్హులకే రైతుభరోసా కింద పెట్టుబడి సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడారు. వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈమేరకు మార్గదర్శకాలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు..ప్రభుత్వం ప్రవేశపెట్టే ఏ పథకమైనా అర్హులకు అందినప్పుడే దాని ఉద్దేశం నెరవేరుతుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అందించే పెట్టుబడి సాయాన్ని భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ అందించింది. దీంతో ఈ నిధులు పక్కదారి పట్టాయి. రియల్ ఎస్టేట్ వెంచర్లు, కొండలు, గుట్టలకు కూడా రైతుబంధు సాయం అందింది. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్ ఈసారి అర్హులకే రైతుబంధు అందించేలా మార్గదర్శకాలు సిద్ధం చేస్తోంది. పూర్త పారదర్శకంగా రైతుభరోసా స్కీమ్ అమలుచేస్తామని తెలిపింది. రైతుభరోసా అందించేందుకు ప్రభుత్వం గ్రామాల వారీగా సాగుభూమి వివరాలు సేకరిస్తోంది. రియల్ ఎస్టేట్ భూములు ఎన్ని ఉన్నాయి.. కొండలు, గుట్టలు ఎన్ని ఉన్నాయి. సాగులో లేని దేవాలయ భూములు, వక్ఫ్ భూములు ఎన్ని ఎకరాలు ఉన్నాయి అనే వివరాలు మూడు రోజుల్లో ఇవ్వాలని వ్యవసాయాధికారులకు సూచించింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో ఏటా రూ.10 వేల చొప్పున చెల్లించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏటా రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చింది. ఈమేరకు అర్హులను ఎంపిక చేస్తోంది. ఇదే సమయంలో కౌలు రైతులకు కూడా



ఏడాదికి రూ.15 వేల చొప్పున రైతుభరోసా ఇస్తామని తెలిపింది. రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామని ప్రకటించింది. అయితే ఈ స్కీం ఇంకా అమలు కాలేదు. ప్రస్తుత సీజన్‌లో రైతు భరోసా కింద రైతులకు మాత్రమే సాయం అందించే అవకాశం ఉంది. ఈ క్రమంలో అనర్హులను తొలగించి రైతు భరోసా సాయం అందించేందుకు కసరత్తు చేస్తోంది. రైతు భరోసా కొత్త మార్గదర్శకాల ప్రకారం.. ప్రభుత్వ ఉద్యోగులు, ఐటీ చెల్లింపుదారులు, ప్రజాప్రతినిధులు, బడా వ్యాపార వేత్తలకు పెట్టుబడి సాయం అందదు. బీడుభూములు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు ఈ పథకం వర్తించదు. దీంతో ప్రభుత్వానికి భారీగా నిధులు మిగులాయని సీఎం భావిస్తున్నారు. ఇక రైతుభరోసాను 5 ఎకరాలలోపు వ్యవసాయ భూమి ఉన్నవారికి మాత్రమే వర్తింపజేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిని బీఆర్ఎస్ తప్పు పడుతోంది. కానీ మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ప్రకారం.. రైతు భరోసా 10 ఎకరాలలోపు వారికే ఇవ్వాలని చాలా మంది రైతులు సూచించారు. ఈ నేపథ్యంలో అధికారికంగా మార్గదర్శకాలను వారం పది రోజుల్లో విడుదల చేసే అవకాశం ఉంది.

## స్క్రాప్ దుకాణానికి చేరిన పాఠ్యపుస్తకాలు గిరిజన సంక్షేమ శాఖ అధికారుల నిర్వాకం



**నాగర్ కర్నూలు:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల చేతిలో ఉండాల్సిన పాఠ్యపుస్తకాలు చెత్తకుప్పకు చేరాయి.... ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 45 కట్టల పుస్తకాలు కనీసం సీల్ కూడా తీయనివి ఆరు నుంచి పదవ తరగతి వరకు కలిగిన ఇంగ్లీష్ పుస్తకాలు స్క్రాప్‌కు చేర్చిన సంఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో సంచలనం రేపింది.... ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అందాల్సిన పాఠ్యపుస్తకాలు అచ్చంపేట పట్టణ కేంద్రంలోని స్క్రాప్ దుకాణానికి చేర్చారు... గత విద్యా సంవత్సరానికి సంబంధించిన ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు చెందిన ఇంగ్లీష్ పుస్తకాలు మారుమూల గిరిజన ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు సకాలంలో అందజేయకుండా వాటిని నిలువ చేసి డబ్బులకు కక్కుర్తి పడి వాటిని స్క్రాప్ కింద విక్రయించేందుకు యత్నించిన సంబంధిత గిరిజన సంక్షేమ శాఖ అధికారుల బాగోతాన్ని స్థానికులు బయటపెట్టారు. నిన్న రాత్రి పట్టణంలోని ఓ చెత్త కాగితాలు విక్రయించే డంపింగ్ దుకాణంలో అచ్చంపేట నియోజకవర్గం లోని గిరిజన సంక్షేమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేయాల్సిన పాఠ్యపుస్తకాలను వారికి పంపిణీ చేయకుండా సంబంధిత అధికారులు వాటిని బహిరంగ మార్కెట్లో స్క్రాప్ కింద విక్రయించి డబ్బులు చేసుకునేందుకు కక్కుర్తి పడి విక్రయిస్తున్న సంగతి బహిరంగపరిచారు. వాటిని బహిరంగ మార్కెట్లో విక్రయించడం ఏమిటని వారు సంబంధిత అచ్చంపేట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాఠ్యపుస్తకాలను ఆటోలో పోలీస్ స్టేషన్ కు తరలించారు. పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందకుండా చేసిన సంబంధిత గిరిజన సంక్షేమ శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అచ్చంపేట నియోజకవర్గం లోని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు....

## తాడేపల్లిగూడెంలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి -ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం:** తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని మెడికల్ హబ్ గా తయారు చేస్తామని మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రి నీ గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ సహకారంతో అత్యాధునిక సాంకేతిక టెస్టింగ్ యూనిట్ లు ఉన్నాయని, వాటి ద్వారా నెలకు 22,000 మందికి 90 రకాల పరీక్షలు చేసే అవకాశం ఉందన్నారు. రాబోయే రోజుల్లో వాటిని మరింత అభివృద్ధి చేసి పేద ప్రజల ప్రాణాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కార్పొరేట్ స్థాయి వైద్య చికిత్సలు అందిస్తామన్నారు. నరసాపురం ఎంపీ, కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపడుతున్నారని ఆయన ద్వారా ఆసుపత్రికి ప్రత్యేక సదుపాయాలతో పాటు మరింతమంది వైద్యుల నియామకం కోసం కృషి చేస్తామన్నారు. తాడేపల్లిగూడెం ఇప్పటికే వంద పడకల ఆసుపత్రి ప్రజలకు సేవలు అందిస్తుండగా మరో 600 పడకల ను పెంచే విధంగాచర్యలు తీసుకుంటున్నామన్నారు. వైద్యులు కూడా వారికి శక్తికి మించి పేద ప్రజలకు సేవలందించి రాష్ట్రంలోనే తాడేపల్లిగూడెంను వైద్యరంగంలో ముందుంచేందుకు కృషి చేయాలన్నారు. అవసరమైతే ప్రైవేట్ హాస్పిటల్ నుంచి వైద్యుల సహకారం కూడా తీసుకుంటామని వారితో ఇప్పటికే మాట్లాడామన్నారు. ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఎం తాతారావు, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ సూర్యనారాయణ మూర్తి మరియు 11 వ వార్డు ఉమ్మడి నాయకులు కాళ్ల గోపి, ఏరుబండి సతీష్, యాదవ శివాజీ, కిషోర్ సాయి జగదీష్, తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఉమ్మడి నాయకులు వర్తనపల్లి కాశి, పట్నాల రాంపండు, గురుజు సూరిబాబు, పై బోయిన రఘు, పాలూరి వెంకటేశ్వరరావు, పుల్లా బాబి, సజ్జ సుబ్బు, మద్దాల మణికుమార్, గుండుమోగుల సురేష్, చాపల రమేష్, కేశవభట్ల విజయ్, రౌతు సోమరాజు, పైబోయిన వెంకటరామయ్య, నీలిపాల దినేష్ యాదవ్, బైయనపాలెపు ముఖేష్ సందాక రమణ, కూచిపూడి వెంకటరత్నజీ, మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

========================

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**పెంటపాడు:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, సిపిఐ మండల కార్యదర్శి, పాఠశాల పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ కళింగ లక్ష్మణరావు పేర్కొన్నారు. పెంటపాడు మండలం ప్రభుత్వ పోస్ట్ బేసిక్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని వైస్ చైర్మన్ కళింగ లక్ష్మణరావు, రైతు సంఘం నాయకులు బండారు శ్రీనివాసరావు లు మధ్యాహ్న భోజన పథకం ను పరిశీలించారు. ఈ సందర్భంగా కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థులకు వడ్డించే అన్నం మెత్తగా ఉంటుందని, గుడ్లు ఉడికి, ఉడకకుండా సగం గుడ్లు వస్తున్నాయని, రాగి జావలో ఇసుక వస్తుందని,కూరలు రుచిగా ఉండడం లేదని, సాంబారు చాలా పలుచగా వేస్తున్నారని,భోజనం రుచిగా ఉండడం లేదని విద్యార్థులు తనతో చెప్పి బాధపడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సంబంధిత మండల అధికారులు తక్షణమే మధ్యాహ్న భోజన పథకం కాంట్రాక్ట్ దారునితో మాట్లాడి సమస్యను పరిష్కరించి, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లేనిపక్షంలో తామే స్వయంగా స్థానిక ఎమ్మెల్యే, మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని ఆయన హెచ్చరించారు.

=========================

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**డోన్:** వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట సుబ్బారెడ్డి అన్నారు. వ్యాధుల పట్ల అవగాహన కల్పించేందుకు పాఠశాల ఆవరణలో హెల్త్ అసిస్టెంట్ సునీత మాట్లాడుతూ వర్షా కాలంలో మురికి నీరు నిల్వ ఉన్నచోట దోమలు ఆవాసాలను ఏర్పాటు చేసుకుంటాయని, వాటి వల్ల ఆహారం కలుషితమై రోగాల బారినపడి ఆరోగ్యం దెబ్బతింటుందని, అందుకే మన పరిసరాలలో మన ఇంటి చుట్టూ శుభ్రంగా ఉండునట్లు చూడాలన్నారు. సెప్టిక్ ట్యాంక్ లోని మురికినీరు త్రాగే నీటితో కలియడం వల్ల నీరు కల్మషమై, వాటిని తాగడం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారని, దానివల్ల డయేరియా లాంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. అందుకే కాచి చల్లారిన నీటిని తాగాలన్నారు. వేడి పదార్థాలను తీసుకోవడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, వెంకట లక్ష్మీ,వెంకట రమణ, లక్ష్మయ్య, రవిశేఖర్, శ్రీనివాసులు, రాధ, జయసుబ్బరాయుడు, సుభాన్, మధుసూదన్ రెడ్డి, సుబ్బారాయుడు, సంజీవరెడ్డి, భూకాంత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్ కార్యచరణపై సమావేశం

**మద్దికేర:** మద్దికేర మండల కేంద్రం నందు వ్యవసాయ అధికారి కార్యలయం నందు గ్రామ వ్యవసాయ సహాయాకులతో గురువారం రోజున మండల వ్యవసాయాధికారి రవి ఖరీఫ్ సీజన్ కార్యచరణపై సమావేశాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా రాబోవు రోజులలో ప్రతి గ్రామం నందు మట్టి నమూనాలను సేకరించి వ్యవసాయాధికారి కార్యలయానికి చేర్చాలని,పిఎం కిసాన్ పై తప్పొప్పులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఏవో రవి ఆదేశించారు.అదేవిధంగా కౌలు రైతులను ప్రతి ఆర్.బి.కె పరిధిలో కనీసం 30 మంది రైతులను గుర్తించి కౌలు కార్డు కొరకు నమోదు చేయించవలసినదిగా ఏవో తెలియజేశారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పత్తి రసం పీల్చే పురుగుల ఉధృతి తగ్గించుకోవడానికి ఇమిడ్యాక్లోపిడ్ 70-100 ఎమ్మెల్ ఎకరాకు లేదా మోనోక్రోటోఫోస్ 2 ఎమ్మెల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయవలసినదిగా తెలియచేశారు.

అదేవిధంగా వేరుశనగ నందు రసం పిల్చు మరియు ఆకు ముడత నివారణకు సోలమన్ 1 ఎమ్మెల్ లీటరు నీటికి లేదా పెండల్ 2 ఎమ్మెల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయవలసినదిగా రైతులకు తెలియాగచేయవలసినదిగా వ్యవసాయ అధికారి తెలియచేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి భోజరాజు,గ్రామ వ్యవసాయ సహాయకులు, ఎంపీఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

# అసమాన యోధుడు జనరల్ మానెక్‌షా...



ఆయన యుద్ధ వీరుడు. సాహస సైనికుడు. సమర్ధ నాయకుడు. అయిదు యుద్ధాలలో పాల్గొని, తుపాకీ గుళ్ళు శరీరంలో దిగినా, విశ్రమించని పోరాట యోధుడు. పాకిస్తాన్ యుద్ధ విజయ సారథి. ఆయనే ధైర్య సాహసాలకు మారు పేరుగా నిలిచిన భారత సైనికుడు, జాతీయ హీరో ఫీల్డ్ మార్షల్ మానెక్‌షా. అయన పూర్తి పేరు శాం హెూర్ముస్‌జీ ఫ్రేంజీ జెమ్‌షెడ్జీ మానెక్ షా (ఏప్రిల్ 3, 1914 %-% జూన్ 27, 2008). 1971లో పాకిస్తాన్తో యుద్ధంలో భారత్‌కు అతిపెద్ద సైనిక విజయాన్ని సాధించి పెట్టిన ఆయన బంగ్లాదేశ్ ఆవిర్భావానికి అద్యుడయ్యారు. 1914 ఏప్రిల్ 3వ తేదీన అమృతసర్ లోని పార్శీ దంపతులకు మానెక్‌షా జన్మించారు. ఆయన తల్లిదండ్రులు గుజరాత్ రాష్ట్రంలోని వల్సాద్ అనే చిన్న పట్టణం నుంచి అమృతసర్, పంజాబ్ రాష్ట్రంకు వలస వెళ్ళారు. అమృతసర్, నైనిటాల్‌లలో పాఠశాల విద్య పూర్తయ్యాక డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీలో క్యాడెట్‌గా తొలి బ్యాచ్‌లో మానెక్ షా చేరారు. 1934లో ఆయన సైన్యంలో రెండో లెఫ్టినెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. జూన్ 7, 1969 న జనరల్ కుమార మంగళం నుండి 8వ సైనిక దళాల ప్రదానాదికారిగా బాధ్యతలు స్వీకరించి 15, జనవరి 1973 న పదవీ విరమణ చేసారు. బ్రిటిష్ పాలనా కాలం మొదలుకొని నాలుగు దశాబ్దాల పాటు సైన్యంలో సేవలు అందజేసిన శాం మానెక్‌షా- రెండవ ప్రపంచ యుద్ధంలోను, భారత స్వాతంత్ర్యానంతరం చైనా, పాకిస్థాన్‌లతో జరిగిన మూడు యుద్ధాల సందర్భంగాను ప్రదర్శించిన వ్యూహ చతురత, బుద్ధి కుశలత అమోఘమైనవి. రెండో ప్రపంచ యుద్ధం జరుగు తున్నప్పుడు జపాన్ ఆక్రమిత దళాలను తిప్పి కొట్టేందుకు ఉద్దేశించిన సైనిక విభాగం అధిపతిగా బర్మాలో ఆయన ప్రాణాలొడ్డి పోరాడారు. కడుపులోకి ఏడు గుళ్లు దూసుకుపోయి తీవ్రంగా గాయపడ్డారు. అపూర్వ ధైర్యసాహసాలు ప్రదర్శించిన సైనికులకు ఇచ్చే అత్యున్నత పతకం 'మిలిటరీ క్రాస్'ను మృతులకు ప్రకటించ రాదన్నది నియమం. మానెక్‌షా బతికి బట్టకట్టక పోవచ్చునని భావించిన నాటి మేజర్ జనరల్ డి.టి.కోవన్, తన 'మిలిటరీ క్రాస్ రిబ్బన్'ను తక్షణం మానెక్‌షాకు ప్రదానం చేశారు. అదృష్టవశాత్తు మృత్యుముఖం లోంచి బయట పడిన మానెక్‌షా, మరోసారి బర్మాలో జపాన్ సైనికులను ఢీకొన్నారు. మళ్ళీ గాయ పడినప్పటికీ వెన్ను చూపలేదు. జపాన్ సైనికులు లొంగిపోయాక, 10 వేల మందికిపైగా యుద్ధ ఖైదీలకు పునరావాసం కల్పించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. 1947లో దేశవిభజన, 1947-48లో జమ్ము కాశ్మీర్‌లో సైనిక చర్యల సందర్భంగా ఆయన తన పోరాటపటిమను మరోమారు లోకానికి చాటి చెప్పారు. 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధం ఆయన వ్యూహ నైపుణ్యానికి, దీక్షాదక్షతలకు అద్దం పట్టింది. ఆ యుద్ధంలో పాక్ చిత్తుగా ఓడిపోవడమే కాదు, 45,000 మంది పాక్ సైనికులు, మరో 45,000 మంది పౌరులు యుద్ధ ఖైదీలుగా పట్టుబడ్డారు. తరువాత బంగ్లా ఆవిర్భావానికి దోహద పడిన సిమ్లా అంగీకారం కుదర్చడంలోనూ ఆయనది కీలక భూమికే. ఆయన సమర్ధ సారథ్యం దేశసైనిక దళాల్లో సరికొత్త విశ్వాసాన్ని, ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపింది. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం 1973 జనవరిలో మొట్టమొదటి ఫీల్డ్‌మార్షల్‌గా పదోన్నతి కల్పించి, ఆయనను సముచిత రీతిలో గౌరవించింది. 1971 ఆరంభంలో తూర్పు పాకిస్థాన్ నుంచి పెద్దయెత్తున శరణార్థులు భారత్‌లోకి వస్తున్న సమస్యపై ఆ ఏడాది ఏప్రిల్ 27న జరిగిన క్యాబినెట్ సమావేశానికి త్రివిధ దళాధిపతుల కమిటీ అధ్యక్షుడిగా ఉన్న మానెక్‌షానూ ఆహ్వానించారు.ఈ సమస్యని పరిష్కరించడానికి తక్షణం సైనికులని పంపాలన్న ప్రధానమంత్రి ఇందిరాగాంధీ నిర్ణయాన్ని వాతావరణం అనుకూలంగా లేదన్న కారణముతో ఒప్పుకోకుండా, వెంటనే యుద్ధానికి దిగక తప్పదంటే మానసిక లేదా శారీరక అనారోగ్య కారణాలపై రాజీనామా చేయడానికి తాను సిద్ధమే అనడం ద్వారా తన నాయకత్వ లక్షణాలని చాటిన ఈయన, తన సమర్థ వాదనతో క్యాబినెట్‌ను ఒప్పించి 1971 డిసెంబరులో, అన్ని విధాలా సానుకూల పరిస్థితుల్ని చూసుకొని పాక్‌పై పూర్తిస్థాయి యుద్ధాన్ని ప్రారంభించి, అద్భుత విజయం సాధించి చూపి తన నిర్ణయం ఎంత సరియినదో నిరూపించి వ్యూహ కర్తగా ఆయన చతురతను చాటిచెప్పిన వైనం అద్వితీయం. మీ యుద్ధ విమానాలు నాశనం చేశాం, మిమ్మల్నందరిని మా సైనికులు చుట్టూ ముట్టి వున్నారు. లొంగిపోక పోతే నిర్ధాక్షిణ్యంగా చంపేస్తాం అంటూ పాకిస్తాను సైనికులని కఠినంగా హెచ్చరించి శత్రువులని లొంగదీసుకున్న గొప్ప తనం ఆయనకే సొంతం. శాం మానెక్‌షా గొప్ప వక్త కూడా. ముక్కు సూటిగా నిర్మొహమాటంగా మాట్లాడే వ్యక్తి. భారత సమాజాన్ని నాయకత్వ కొరతే పట్టి పీడిస్తోందంటూ ఒక సందర్భంలో ధైర్యంగా దాపరికం లేకుండా చెప్పారు. అన్ని రంగాల్లో నాయకత్వ కొరతే దేశంలోని అస్తవ్యస్త పరిస్థితులకు కారణమని స్పష్టం చేశారు. వృత్తిపరమైన సామర్థ్యం, విజ్ఞానం, నిజాయతీ, నిష్పాక్షికత, ధైర్యం, విశ్వసనీయత, ప్రజా సమస్యల పరిష్కారం పట్ల నిబద్ధత - ఇవీ నాయకుడికి ఉండాల్సిన లక్షణాలని వివరించి, లక్షలమంది సైనికులకు, సైనికులుగా చేరాలనుకున్న వారికే కాకుండా సామాన్యులకి కూడా స్ఫూర్తిగా నిలిచారు. భారత్‌కు ఎన్నో విజయాలను అందించిన యుద్ధ సేనాని మానెక్ షా జూన్ 26, 2008 గురువారం అర్ధరాత్రి 94ఏళ్ల వయస్సులో మృతి చెందారు.


# అజరామరాలు కాళ్ళకూరి నాటకాల

తెలుగు నాటక రంగ చరిత్రలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న నాటకాలు... వరవిక్రయము, చింతామణి. ఆ రెండూ తెలుగు వైభవం చాటే నాటకాలు. రెండూ కూడా చలన చిత్రాలుగా రూపొంది ప్రజాదరణ పొందడం విశేషం. వరవిక్రయము అప్పటి సాంఘిక దురాచరాన్ని ఎండగడితే " చింతామణి" సజావుగా నడిచే జీవితం ఎలా నాశనం అయిపోవచ్చో అద్దం పడుతుంది. ఆ నాటకాలను రచించి తెలుగు వారి హృదయాలలో చిరకాలం నిలచి పోయారు కాళ్ళకూరి నారాయణరావు. నారాయణ రావు కేవలం నాటక రచయిత మాత్రమే కాదు. బహుకళా ప్రపూర్ణులు. సంఘ సంస్కర్త, మొట్టమొదటి ప్రచురణ కర్త, హరికథకులు, కవి, నటులు, నాటకకర్త, పత్రికాధిపతి, మనోరంజని అనే పత్రికను నడిపారు. నాటి సమాజంలో ఉన్న దురాచారాలను ఎత్తి చూపించి, నాటకాలుగా మలచి, ప్రదర్శించడమే కాక, సంఘ సంస్కరణను ఆచరణలోనూ చూపించిన మహనీయుడు కాళ్ళకూరి నారాయణరావు. చక్కన్ని ఒరవడి, సంస్కారం, అధర్మాన్ని నిర్భయంగా ఎదుర్కొనే శక్తి, ధైర్యం, సామాజిక స్పృహ, నైతిక విలువలపట్ల విశ్వాసం, బాధ్యతలు విస్మరించిన వారిని వెన్ను తట్టి లేపడం, సాంఘిక దురాచారాలపై ధ్వజం ఎత్తడం, ఇవన్ని కలిగలిపి రూపు దిద్దుకున్న వ్యక్తిత్వం కాళ్ళకూరి నారాయణ రావుది. ఆ కాలంలో కులాంతర వివాహం చేసుకోవడమంటే పెద్ద సాహసం. కళావంతురాలిని పెళ్లి చేసుకున్నారు. తనను కులం నుండి వెలివేసినా, లెక్కచేయని సాహసి, కవితారూప తపస్వి, బహు ప్రతిభా తేజస్వి. సంఘంలోని దురాచారాలను నాటకరాజాలుగా సృష్టించారు. చింతామణి, వరవిక్రయం, మధుసేవ మొదలైన ఆయన విరచిత నాటకాలు అజరామరమైనవి.

కాళ్ళకూరి నారాయణరావు (ఏప్రిల్ 28, 1871 - జూన్ 27, 1927) నాటకకర్త, సంఘసంస్కర్త, ప్రథమాంధ్ర ప్రచురణ కర్త, జాతీయవాది, ఛాయా గ్రహణ వాద్యాదురంధరుడు, 'మహాకవి' బిరుదాంకితులు. ఆయన పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరము మండలం, మత్స్యపురి గ్రామంలో 1871, ఏప్రిల్ 28 న బంగారురాజు, తల్లి అన్నపూర్ణమ్మలకు జన్మించారు. అయన రచించిన నాటకాలలో చింతామణి (1921), వర విక్రయం (1923), మధుసేవ (1926) బాగా ప్రసిద్ధిచెందినవి. వాటిని చాలా మంది నాటకాలుగా ప్రదర్శించారు. తెలుగు సినిమాలుగా కూడా నిర్మించబడి మంచి విజయం సాధించాయి. తెలుగు నాటక రంగంలో పది అత్యుత్తమ నాటకాలలో చింతామణి ఒకటి. ఆ నాటకం చాలా ప్రసిద్ధి చెందింది. 1956లో పి.ఎస్. రామకృష్ణరావు దర్శకత్వంలో ఎన్టీఆర్, భానుమతి ప్రధాన పాత్రలుగా భరణి స్టూడియోస్ బ్యానర్ పై సినిమాగా నిర్మించారు. "చింతామణి " నాటకం తెలుగు నాటక రంగాన్ని ఓ ఊపు ఊపింది. ఒక వ్యసనం వ్యక్తిని ఎంత హీన స్థితికి దిగజారుస్తుందో, పర్యవసానాలు ఎంత దారుణముగా ఉంటాయో ప్రతిబింబించారు. ఆ నాటకానికి కనీ వినీ ఎరుగని ఆదరణ లభించింది. ఆదాయానికి లోటులేకండా ఇంకా మరిన్ని నాటకాలు సమర్పించడానికి వీలుగా బోళ్ళు డబ్బు తెచ్చి పెట్టింది. చింతామణి నాటకం వేశ్యావృత్తికి వ్యతిరేకంగా ఉద్యమం జరుగుతున్న కాలంలో రాయబడింది. వేశ్యావృత్తిని నిరసిస్తూ కాళ్లకూరి రచన ఈ నాటకం. ఆనాడు చింతామణిని ప్రదర్శించని నాటక సమాజమంటూ లేదు. ఈ నాటకంలోని పద్యాలు ప్రజల నోటిలో తాండవించాయి. సంస్కార భారతి వారు ఈ నాటకాన్ని ఇటీవల కాలం వరకు ప్రదర్శించారు. ఆ నాటకం బహుళ ప్రాచుర్యం పొందింది. నేటికీ విజయవంతంగా ప్రదర్శిత మవుతోంది.

గురజాడ కాలంలో "కన్యాశుల్కం", తరువాత "వరవిక్రయం" అంతటి ఘనత లభించింది. రెండూ తెలుగు నాటక రంగ ఇతిహాసంలో ఆణిముత్యాలే. కన్యాశుల్కం అప్పటి సాంఘిక దురాచారాన్ని ఎదుర్కుంటే, వర విక్రయం ఆ కాలం సమకాలీన పరిస్థితులకు అద్దం పడుతూ ఆ సాంఘిక దుస్థితిని ఎండకడుతూ వచ్చింది.గురజాడ " కన్యాశుల్కం" సాంఘిక దురాచారాలని ఖండిస్తూ, మార్పుకు అంకురార్పణ చేస్తే, కాళ్ళకూరి నారాయణరావు గారి సాంఘిక నాటకం - వరవిక్రయం (1921), అప్పటి సమకాలీన పరిస్థితులకు అద్దం పడుతూ అనర్థ హేతు చర్యలు వ్యతిరేకిస్తూ, సాంఘిక ధర్మానికి పాటుపడింది. ఆ కాలంలోని సామాజిక సమస్యలకు తనదైన విచార ధారతో విశ్లేషించి, లోకం తీరును వరవిక్రయం రూపంలో మలిచారు. పెళ్ళి చేసుకోవడానికి భారీగా కట్న కానుకలు వసూలు చేస్తూ, వివాహం ఐదు రోజులు జరిపించుకొని, వైభవోపేతముగా సేవలు చేయించుకోవడం, పిల్ల తల్లి తండ్రులను అప్పుల ఊబిలోకి నెట్టి వేయడం వంటి పరిస్థితులను ప్రతిఘటించడానికి, నైతిక భాద్యతలను నిర్వర్తించేందుకు పిలుపునిచ్చారు. సి.పిల్లయ్య 1939 లో వరవిక్రయము సినిమా తీసారు. భానుమతి రామకృష్ణ ఆ సినిమాలో కాళింది గా నటించారు. ఈ చిత్రం ద్వారా ఆమెకు మంచి పేరు వచ్చింది. సింగరాజు లింగరాజుగా బలిజేపల్లి లక్ష్మీకాంత కవి గారు వేశారు. "నటన అంటే అది" అని అనిపించు కున్నారు. ఆయన రచనలలో...మద్యపానం వలన కలిగే దుష్పరిణామాలను ఎత్తి చూపిన నాటకం మధుసేవ. అలాగే రాజరాజ నరేంద్రుని కుమారుడని పేర్కొనే సారంగ ధరునికీ, చిత్రాంగికీ నడుమ జరిగిన కథ చిత్రాభ్యుదయం. అంతేగాక పద్మ వ్యూహం (1919) , సంసార నటన (1974 కళలో ధారవాహికగా ప్రచురితం) మొదలైన నాటకాలు కారణంలేని కంగారు (1920), దసరా తమాషాలు (1920), లుబ్ధగ్రేసర చక్రవర్తి (1906), రూపాయి గమ్మత్తు (1920), ఘోరకలి (1921), మునిసిపల్ ముచ్చట్లు (1921), విదూషక కపటము (1921) వంటి ప్రహసనాలు ఆయన రచించారు. కాళ్ళకూరి 1919 లో రాసిన " పద్మవ్యూహం" నాటకంలో పద్యాలతో ఉన్న సంభాషణలను పొందు పరిచారు.ప్రముఖ రంగస్థల నటులు గుమ్మడి గోపాలకృష్ణ...కాళ్లూరి శిష్యులు కాగా, కొత్తె వెంకటాచారి నారాయణరావు... నాటకాల మీద పి.హెచ్.డీ చేశారు. కాళ్లూరి 1927, జూన్ 27న మరణించారు.

## సాహితీవేత్తలకు మార్గదర్శకుడు...!



బంకిం చంద్ర చటోపాధ్యాయ పేరు తెలియని భారతీయుడు ఉండడు అంటే అతిశయోక్తి కాదు. వందేమాతరం గీత రచయితగా ఆయన యావత్భారతానికి సుపరిచితులే. ఆయన రచయిత, కవి, పాత్రికేయుడు. ఆయన వందే మాతరం మొదట సంస్కృత స్తోత్రంలో భారత దేశాన్ని మాతృదేవతగా వ్యక్తీకరించారు. ఆ గీతం ద్వారా భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో కార్యకర్తలను ప్రేరేపించారు.బంగ్లా భాషలోని అగ్ర రచయితల్లో ఒకరుగా భావించే బంకిం చంద్ర చటోపాధ్యాయ తన రచనలతో కేవలం బంగాలీ సమాజాన్నే కాదు, మొత్తం దేశాన్నే ప్రభావితం చేశారు. ఆధునిక భారతీయ సాహిత్య చరిత్రలో బంకించంద్ర చటర్జీ అగ్రగణ్యులలో ఒకరు..ఒక్క బెంగాలీ సాహిత్యాన్నే కాక సమస్త భారతీయ సాహిత్యాలను ఆయన పంతొమిదో శతాబ్ది ఉత్తరార్దంలో, ఇరవయ్యో పూర్వార్దంలో అంటే సుమారు ఒక శతాబ్దం పాటు ప్రభావితం చేసారు. ప్రపంచ సాహిత్య చరిత్రలో జాతుల విముక్తి పోరాటాలలో, స్వాతంత్ర్య సమర చరిత్రలో ఒక మహా కవి రచించిన దేశభక్తి గీతం తన జాతి జనులను ఉత్తేజపరిచి, ఉద్యమింప చేసిన సంఘటన, బంకించంద్రుడి విషయంలో లాగ మరొక దేశంలో, మరొక దేశ చరిత్రలో చోటు చేసు కోలేదనేది వాస్తవం. బంకిం చంద్ర చేత ప్రచురితమైన ఆయన తొలి రచన బంగ్లా కాదని, ఆంగ్లమని చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. దాని పేరు రాజ్‌మోహన్స్ వైఫ్. ఆయన మొదటి బంగాలీ రచన దుర్గేష్ నందిని. ఆయన ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా భారత దేశంలో ప్రథమ స్వతంత్ర సంగ్రామం జరిగిన 1857లోనే బీఏ ఉత్తీర్ణులు అయ్యారు. బెంగాల్‌లో మొదటగా బి.ఏ డిగ్రీ పొందిన వ్యక్తి ఈయనే కావడం విశేషం. 1869లో ఆయన లా డిగ్రీ అందుకున్నారు. స్వస్థాన వేష భాషల పట్ల గౌరవాభిమానాలు కలవాడు. ఇరవై ఏళ్ళు నిండకముందే 'లలిత ఓ మానస్' అనే కవితా సంపుటి రచించాడు.

# రాజకీయాల్లో ఊహకందని పరిణామాలు...!

తెలంగాణ ఉద్యమకారుడిగా, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించినవాడిగా పేరుపడిన కేసీఆర్ పరాజయం పొందడం. తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు సన్నిహితుడుగా మెలిగిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి, ఆ పార్టీ తరఫున ముఖ్యమంత్రి కావడం, ఈసారి శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో తన అభ్యర్థులను పోటీకి నిలబెట్టకపోవడం. సుదీర్ఘ ఉద్యమ చరిత్ర గల ఉభయ కమ్యూనిస్టు పార్టీలు తెలుగు రాష్ట్రాల్లో మిణుగురు పురుగుల వెలుతురు స్థాయికి పరిమితం కావడం. కేంద్రంలో మోడీ ప్రభుత్వం హవా తగ్గిపోయి, సంకీర్ణ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం.. వంటి వన్నీ షాక్ కలిగించేవే మరి. తెలంగాణా రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేతగా కేసీఆర్‌ను గుర్తించి బీఆర్ఎస్‌కు పట్టం కట్టారు. రెండోసారి అమలు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అధికారం ఇచ్చారు. మూడోసారి వచ్చేసరికి ఊహించని పరిణామాలు ఎదుర్కోవాల్సి వచ్చింది. కారణం.. ఉద్యోగ నియామకాలు పూరించకపోవడం, గ్రూప్ పరీక్షలు సకాలంలో నిర్వహించ లేకపోవడం, పేపర్ లీకేజీ నిరుద్యోగులు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేశారు. వారే ప్రభుత్వంపై బహుళంగా వ్యతిరేక ప్రచారం చేశారు. బీజేపీతో అంతర్గత ఒప్పందం జరిగిందనే ప్రచారం కూడా కొంత వ్యతిరేక ఓటుకు కారణమయ్యింది. ఇలాంటి కారణాలతో కేవలం 1.8 శాతం ఓట్ల తేడాతో బీఆర్ఎస్ అధికారం చేజారిపోయింది. ఒక్క సీటూ గెలవలేదు. దీనికి తోడు కాంగ్రెస్‌ను నిరోధించేందుకు బీజేపీ అభ్యర్థుల గెలుపునకు సహకరించారన్న అపవాదు మూటగట్టుకున్నారు. ఈ పరిణామాలు బీఆర్ఎస్‌లో అంతర్గత సంక్షోభానికి తెరలేపాయి. గెలిచిన ఎమ్మెల్యేలు, నాయకులు నెమ్మదిగా పక్క చూపులు మొదలుపెట్టారు. కొంతమంది అధికార పార్టీ బాట పట్టారు. ఇలా ఊహకందని పరిణామాలతో రాష్ట్ర, దేశ రాజకీయాలు రంజుగా మారనున్నాయి. ఇన్ని చిత్ర విచిత్ర రాజకీయ పరిణామాల మధ్య కూడా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ సజావుగా సాగుతూనే ఉన్నది. కార్మికులు, రైతాంగం, నిరుద్యోగులు, విద్యార్థుల పరిస్థితులు ఆందోళనకరంగానే ఉంది. పోటీ పరీక్షల లీకేజీలు ఆగడం లేదు. ఉచిత విద్యా, ఉచిత వైద్యం ఎన్నికల వాగ్దానాలుగానే మిగులుతున్నాయి. జీవించే హక్కుకు భద్రత కానరావడం లేదు. కేవలం కార్పొరేట్ శక్తుల రక్షణ కోసం కొత్త క్రిమినల్ చట్టాలు మరింత కఠినంగా అమలు కాబోతున్నాయి. ప్రజలకు, పాలకుల విధానాలకు మధ్య అంతరాలు నానాటికి పెరుగుతున్నాయి. హక్కుల సాధనకు ఉద్యమాలే శరణ్యం అన్న భావన స్థిరపడి, బలపడుతున్నది. ప్రజలే చరిత్ర నిర్మాతలన్నది నిత్య సత్యం! అలాగే అభ్యర్థులపై ఉన్న తీవ్ర వ్యతిరేకత బీఆర్ఎస్ ఓటమిలో కీలక భూమిక పోషించింది. ఇలాంటి కారణాలే వైఎస్ఆర్‌సీపీకి ఆంధ్రప్రదేశ్‌లోనూ ఎదురయ్యాయి. అధికారమే పరమావధిగా, అన్ని రకాలుగా సర్దుబాటు చేసుకుని, విశాల ఐక్య సంఘటనతో చంద్రబాబు ఎట్టకేలకు అధికారంలోకి రాగలిగారు. తెలంగాణ ఎన్నికల్లో ఉభయ కమ్యూనిస్టు పార్టీల ప్రాభవం మసకబారిపోయింది. 1983కి ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయ శక్తిగా కమ్యూనిస్టుల ఐక్య సంఘటన ఉండేది. ఆ తర్వాత ఎన్టీఆర్ స్థాపించిన తెలుగు శం పార్టీ అనుసంధాన పార్టీలుగా మారిపోయాయి. ఎన్నికల సమయంలో బేరసారాలాడి అభ్యర్థులను నిలబెట్టుకుని గెలిపించుకునే దుస్థితికి నెట్టివేయబడ్డాయి. ఇక ఆ వెనుకబాటు అలాగే కొనసాగుతూ వచ్చింది. ఇటీవలి తెలంగాణలో జరిగిన ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం పార్టీలు చివరి వరకు బీఆర్ఎస్‌తో పొత్తుకు ప్రయత్నాలు చేశాయి. అది బెడిసికొట్టడంతో సీపీఐ, కాంగ్రెస్ పార్టీని అభ్యర్థించి కేవలం ఒక సీటులో పోటీచేసి గెలిచింది. మొదట్లో ఒంటరిగా పోటీ చేసిన సీపీఎం చావుతప్పి కన్నులొట్టపోయిన చందంగా కొద్ది ఓట్లకే పరిమితమై ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీకి భేషరతుగా మద్దతు ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సమయంలో కూడా ఆ పార్టీల ఊసేలేదు. తెలుగు రాష్ట్రాల్లో ఆ పార్టీల దీనస్థితిని ఎవరూ ఊహించి ఉండరు. కేంద్ర విషయానికొస్తే బీజేపీ చార్ సౌ పార్ ఆశించి, దో సౌ పార్ కే పరిమితం అయింది. రాజ్యాంగ మార్పు చేస్తారనే అంశం, ముస్లిం వ్యతిరేక ప్రచార అంశాలు బీజేపీని ఇరుకున పెట్టాయి. ఎన్డీఏ కూటమిలోని చిన్నాచితకా పార్టీలతో పాటు చంద్రబాబు, నితీష్ కుమార్‌ల సహకారంతో అధికారంలోకి రాగలిగింది. అది మోడీ ప్రభావానికి, బీజేపీకీ పెద్ద దెబ్బ అనే చెప్పాలి. ఏక వ్యక్తి, ఏక పార్టీ పాలన నుండి ఎన్డీఏ కూటమిగా మాత్రమే అధికారంలోకి రాగలిగింది. ఇండియా కూటమి తీవ్రంగా కృషిచేసినా, అధికారాన్ని దక్కించుకోలేకపోయింది. బలమైన ప్రతిపక్షం స్థానంతో సరిపెట్టుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లోనూ తెలంగాణాలో ఎవరూ ఊహించని పరిణామాలు చోటు చేసుకున్నాయి. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం 8 స్థానాలకే పరిమితం కాగా, బీజేపీ అభ్యర్థులు అనూహ్యంగా ఎనిమిది స్థానాల్లో విజయం సాధించడం ఊహలకందని విశేషం. ఒంటరిగా 12 లేదా 14 సీట్లు గెలుస్తామన్న కేసీఆర్ మాటలు.. ఒక్క సీటూ గెలవలేదు. దీనికి తోడు కాంగ్రెస్‌ను నిరోధించేందుకు బీజేపీ అభ్యర్థుల గెలుపునకు సహకరించారన్న అపవాదు మూటగట్టుకున్నారు. ఈ పరిణామాలు బీఆర్ఎస్‌లో అంతర్గత సంక్షోభానికి తెరలేపాయి. గెలిచిన ఎమ్మెల్యేలు, నాయకులు నెమ్మదిగా పక్క చూపులు మొదలుపెట్టారు. కొంతమంది అధికార పార్టీ బాట పట్టారు. ఇలా ఊహకందని పరిణామాలతో రాష్ట్ర, దేశ రాజకీయాలు రంజుగా మారనున్నాయి. ఇన్ని చిత్ర విచిత్ర రాజకీయ పరిణామాల మధ్య కూడా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ సజావుగా సాగుతూనే ఉన్నది. కార్మికులు, రైతాంగం, నిరుద్యోగులు, విద్యార్థుల పరిస్థితులు ఆందోళనకరంగానే ఉంది. పోటీ పరీక్షల లీకేజీలు ఆగడం లేదు. ఉచిత విద్యా, ఉచిత వైద్యం ఎన్నికల వాగ్దానాలుగానే మిగులుతున్నాయి. జీవించే హక్కుకు భద్రత కానరావడం లేదు.

# వలంటీర్లకు టీడీపీ షాక్

**గుంటూరు:** ఏపీలో జూలై 1న పింఛన్ల పంపిణీ జరగనుంది. వాలంటీర్ల స్థానంలో సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నాలుగు వేల రూపాయలతో పాటు మూడు నెలలకు సంబంధించి పెండింగ్ 3000 తో కలిపి.. మొత్తం 7000 అందించాలని నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. ఇది ఒక విధంగా జగన్ కు షాక్ ఇచ్చే అంశమే. ఆది నుంచి పింఛన్ల మొత్తాన్ని పెంచే విషయంలో చంద్రబాబు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారు. ఇప్పుడు మరోసారి పింఛన్ మొత్తాన్ని 3000 నుంచి 4వేల రూపాయలకు పెంచి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. సామాజిక పింఛన్ లబ్ధిదారుల అభిమానాన్ని పొందుతున్నారు.ఏపీలో సంక్షేమానికి ఆధ్యుడు నందమూరి తారక రామారావు. అయితే ఆయన హయాంలో పింఛన్ మొత్తాన్ని 75 రూపాయలు అందించేవారు. అటు తరువాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు సైతం దానిని కొనసాగించారు. 2003లో ఉమ్మడి రాష్ట్రంలో పాదయాత్ర చేశారు రాజశేఖర్ రెడ్డి. సామాజిక పింఛన్ మొత్తాన్ని 75 రూపాయల నుంచి 200 కు పెంచుతానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ మాటను నిలబెట్టుకున్నారు. పింఛన్ మొత్తాన్ని 200 రూపాయలకు పెంచారు. అయితే 2014 ఎన్నికలకు ముందు పాదయాత్ర చేశారు చంద్రబాబు. తాను అధికారంలోకి వస్తే పింఛన్ మొత్తాన్ని వెయ్యి రూపాయలకు పెంచుతానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసి చూపించారు. 2019 ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి పింఛన్ మొత్తాన్ని రెండు వేలకు పెంచుతానని హామీ ఇచ్చారు. కానీ చంద్రబాబు ఆయనకు అవకాశం ఇవ్వలేదు. ఒకేసారి 1000 నుంచి 2000 రూపాయలకు పింఛన్ మొత్తాన్ని పెంచి ఆశ్చర్యపరిచారు.2019 ఎన్నికల్లో జగన్ హామీ ఇచ్చారు. పింఛన్ మొత్తాన్ని పెంచుకుంటూ పోతూ 3000 అందిస్తానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంవత్సరం 250 రూపాయలకు పెంచుకుంటూ పోయారు. 2024 నాటికి మూడు వేల రూపాయల పింఛన్ అందించగలిగారు. ఈ ఎన్నికలకు ముందు కూడా జగన్ పింఛన్ మొత్తాన్ని పెంచుతానని హామీ ఇచ్చారు. 3,500 కు పెంచుతానని.. అధికారంలోకి వచ్చిన తర్వాత 250 రూపాయలు, 2028 తర్వాత మరో 250 రూపాయలు పెంచుతానని చెప్పుకొచ్చారు. కానీ చంద్రబాబు మాత్రం అధికారంలోకి వచ్చిన మరుక్షణం పింఛన్ మొత్తాన్ని నాలుగు వేలకు పెంచుతానని హామీ ఇచ్చారు. పెంచిన మొత్తాన్ని ఏప్రిల్ నెల నుంచి వర్తింప చేస్తానని.. జూలై 1న 4000 తో పాటు మూడు నెలల పెండింగ్ కు సంబంధించి.. మొత్తం 7000 అందిస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పుకొచ్చారు. అందుకు తగ్గట్టుగానే జూలై 1న పింఛన్లు అందించేందుకు ఏర్పాట్లు చేస్తుండడం విశేషం.ఆది నుంచి పింఛన్ల పెంచిన ఘనత చంద్రబాబుకు దక్కుతుండడం జగన్ కు రుచించని విషయం.

# జయదేవ్ పై దాడులు...


## సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో

**గుంటూరు:** ఈ ఎన్నికలకు ముందు రాజకీయాల నుంచి నిష్క్రమించారు గుంటూరు మాజీ ఎంపీ గల్లా జయదేవ్. ఆయన స్థానంలో పోటీ చేసిన మరో పారిశ్రామికవేత్త పెమ్మసాని చంద్రశేఖర్ ఎంపీ అయ్యారు. కేంద్ర సహాయ మంత్రిగా కూడా ఎంపికయ్యారు. ఒకవేళ గల్లా జయదేవ్ మూడోసారి పోటీ చేసి గెలిచి ఉంటే.. ఆయనే కేంద్ర క్యాబినెట్లో మంత్రి అయ్యేవారు. కానీ గత ఐదేళ్లుగా జరిగిన రాజకీయాలను తలచుకొని ఆయన నిష్క్రమించారు. ముఖ్యంగా వైసీపీ సర్కార్ గల్లా జయదేవ్ ని వెంటాడింది. ఎన్ని రకాల ఇబ్బందులు పెట్టాలో అన్ని రకాలుగా పెట్టింది. తాజాగా గల్లా జయదేవ్ కి సంబంధించి ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆయన చిత్రహింసలకు గురైనట్లు ఆ వీడియోలో ఉంది.ఉమ్మడి ఏపీలో గల్లా కుటుంబానికి సుదీర్ఘ నేపథ్యం. అమెరికాలో పెద్ద పారిశ్రామికవేత్తగా ఉన్న గల్లా రామచంద్రరావు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారు. చిత్తూరు జిల్లాలో అమర్ రాజా బ్యాటరీస్ పేరిట భారీ పరిశ్రమలను ఏర్పాటు చేశారు. స్థానికంగా ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గాను పెద్ద ఎత్తున పరిశ్రమలు స్థాపించారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఆ కుటుంబానికి గౌరవం ఇస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలో 2003లో పాదయాత్ర చేసిన రాజశేఖర్ రెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు గల్లా అరుణ కుమారి. చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆమె రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్లో మంత్రిగా కూడా వ్యవహరించారు. రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యారు. తెలుగుదేశం పార్టీలో చేరారు.అటు రాజకీయాలు చేస్తూనే తమ పరిశ్రమలను తెలుగు రాష్ట్రాల్లో విస్తరించాలని భావించారు.2014లో గుంటూరు నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన గల్లా జయదేవ్ ఎంపీగా ఎన్నికయ్యారు. స్వతహాగా పారిశ్రామికవేత్త కావడం, విద్యాధికుడు కావడంతో పార్లమెంట్లో గట్టిగానే మాట్లాడేవారు. ముఖ్యంగా రాష్ట్ర విభజన సమస్యలతో పాటు ప్రత్యేక హోదా గురించి గళమెత్తేవారు. తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ నుంచి బయటకు వచ్చిన తరుణంలో.. ఆ పార్టీ ఎంపీగా ఉన్న గల్లా జయదేవ్ కేంద్ర ప్రభుత్వానికి టార్గెట్ అయ్యారు. శత్రువు శత్రువు మిత్రుడు అన్న కోణంలో జగన్ బిజెపి పెద్దలకు దగ్గర అయ్యారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ గల్లా జయదేవ్ ని టార్గెట్ చేసుకున్నట్లు ప్రచారం జరిగింది. ఒకానొక దశలో గల్లా జయదేవ్ వైసీపీలో చేరతారని.. ఆ మేరకు ఆయన పై ఒత్తిడి పెరిగిందని కూడా టాక్ నడిచింది. కానీ జయదేవ్ ఎక్కడ వెనక్కి తగ్గలేదు. ఈ నేపథ్యంలోనే చిత్తూరు జిల్లాలో ఉన్న అమర్ రాజా బ్యాటరీస్ పరిశ్రమపై వైసీపీ సర్కార్ దాడులు చేయించింది. పర్యావరణ అనుమతులకు మించి ఉత్పత్తులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ.. లేనిపోని తనిఖీల పేరుతో హడావిడి చేసింది. దీంతో అమర్ రాజా యాజమాన్యం తమ పరిశ్రమ విస్తరణను ఏపీలో నిలిపివేసి.. తెలంగాణ వైపు అడుగులు వేసింది.ఎన్నికలకు ముందు రాజకీయాల నుంచి నిష్క్రమించారు గల్లా జయదేవ్. కొద్దిరోజుల పాటు రాజకీయాలకు దూరమవుతానని చెప్పి మరి బయటకు వెళ్లిపోయారు గల్లా జయదేవ్. ఈ నిర్ణయం అందర్నీ ఆశ్చర్యపరిచినా.. తెర వెనుక గల్లా కుటుంబాన్ని జగన్ సర్కార్ వెంటాడినట్లు తాజాగా ప్రచారం సాగుతోంది. ఇప్పుడు బయటపడిన వీడియోలో గల్లా జయదేవ్ ని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారని.. స్టేషన్లో చొక్కా విప్పి మరి హింసించారని ఆ వీడియోలో కనిపిస్తోంది. అయితే ఇది ఎప్పుడు? ఎక్కడ? అన్నది మాత్రం తెలియడం లేదు. వీడియో పై ఏబీఎన్ లోగో ఉంది. కేవలం చిత్రహింసలకు గురి చేసే గల్లా జయదేవ్ టిడిపి నుంచి బయటకు వెళ్ళిపోయేలా చేశారని మాత్రం ప్రచారం జరుగుతోంది. దీనిపై జయదేవ్ నోరు తెరిస్తే గాని బయటకు తెలిసే పరిస్థితి లేదు.

# మహారాజా రంజిత్ సింగ్ విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయనున్న పాకిస్తాన్


కర్తార్‌పూర్ సాహిబ్‌లో మహారాజా రంజిత్ సింగ్ పునరుద్ధరణ చేసిన విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు పాకిస్తాన్ పంజాబ్ ప్రభుత్వం మంగళవారం తెలిపింది. అంతకుముందు ఇదే చోట రంజిత్ సింగ్ తొమ్మిది అడుగుల ఎత్తైన కాంస్య విగ్రహం ఉండగా, తీవ్రవాద ఇస్లామిక్ రాజకీయ పార్టీ అయిన తెహ్రీక్-ఎ-లబ్బైక్ పాకిస్తాన్ కార్యకర్తలు ధ్వంసం చేశారు. దాంతో తిరిగి ఆ విగ్రహాన్ని పునరుద్ధరణ చేశారు.

బుధవారం మధ్యాహ్నం స్థానిక, భారత సిక్కుల సమక్షంలో విగ్రహాన్ని ప్రతిష్ఠించబోతున్నామని పంజాబ్ మొదటి సిక్కు మంత్రి, పాకిస్తాన్ సిక్కు గురుద్వారా పర్బంధక్ కమిటీ అధ్యక్షుడు (పర్ధాన్) సర్దార్ రమేష్ సింగ్ అరోరా చెప్పారు. ఇకపై భారతీయ సిక్కులు కూడా ఇక్కడికి వచ్చి సందర్శించవచ్చు. ఈ సారి విగ్రహానికి ఏం కాకుండా చూడటానికి మరింత భద్రత కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కర్తార్‌పూర్ సాహిబ్‌ను గురుద్వారా దర్బార్ సాహిబ్ అని కూడా పిలుస్తారు. ఇది లాహోర్‌కు ఈశాన్యంగా 150 కి.మీ దూరంలో భారత



సరిహద్దుకు దగ్గరగా ఉంది. మహారాజా రంజిత్ సింగ్ సిక్కు సామ్రాజ్య స్థాపకుడు. 19వ శతాబ్దం ప్రారంభంలో లాహోర్‌లో తన ప్రధాన కార్యాలయంతో వాయువ్య భారత ఉపఖండాన్ని పాలించారు. మహారాజా రంజిత్ సింగ్ వర్ధంతికి సంబంధించి ఉత్సవాల్లో పాల్గొనడానికి గత వారం భారతదేశం నుండి కర్తార్‌పూర్‌కు వెళ్లిన 455 మంది సిక్కులు కూడా బుధవారం విగ్రహావిష్కరణలో పాల్గొంటారు.

# గాజాపై ఇజ్రాయెల్ దాడి..!



ఇజ్రాయెల్ కాల్పుల విరమణ చేయాలని ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నప్పటికి హమాస్ అంతమే లక్ష్యంగా తన దాడులు కొనసాగిస్తుంది. ఈ నేపథ్యంలో తెల్లవారుజామున ఇజ్రాయెల్ దళాలు గాజా నగరంపై మూడు వేర్వేరు వైమానిక దాడులు చేయగా 24 మంది పాలస్తీనియన్లు చనిపోయారు. ఉదయం దక్షిణాన ఉన్న రఫా పట్టణంలోకి ఇజ్రాయెల్ దళాలు చొరబడి ఇళ్లను పేల్చి వేసినట్లు అక్కడి అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఇజ్రాయెల్ వైమానిక దాడులు నగరంలోని రెండు పాఠశాలలను తాకాయి, దీంతో అక్కడ 14 మంది మరణించారు. అలాగే, గాజా స్ట్రిప్‌లోని ఎనిమిది చారిత్రాత్మక శరణార్థుల శిబిరాల్లో ఒకటైన అల్-షాతీ శిబిరంలోని ఒక ఇంటిపై దాడి చేయగా, మరో 10 మంది మరణించారు. అయితే ఈ ఇల్లు ఖతార్‌లో ఉన్న హమాస్ రాజకీయ చీఫ్ ఇస్మాయిల్ హనియే కుటుంబానికి చెందినది. దాడిలో అతని సోదరితో పాటు ఇతర బంధువులు కూడా చనిపోయారు.

# మోడీ వర్సెస్ సంఘ్...

**న్యూఢిల్లీ:** సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత జాతీయ రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. బీజేపీకి క్లీన్ మెజారిటీ రాకపోవడం, ప్రభుత్వ ఏర్పాటులో మిత్ర పక్షాలపై ఆధార పడటంతో అడుగడుగునా ప్రధాని మోదీకి సవాళ్ల ఎదురవుతున్నాయి. గతంలో మోదీని గ్లోబల్ లీడర్‌గా ప్రమోట్ చేసిన ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలే ఆయనకు ఇప్పుడు ఇబ్బందికరంగా మారుతున్నారన్న వార్తలు పెరుగుతున్నాయి. గతంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్న మోదీ, అమిత్ షా ఎన్డీఏ 3.0లో అలాంటి పరిస్థితి లేదు. ప్రభుత్వ నిర్ణయాలే కాదు.. పార్టీలో కూడా ప్రధాని మాట ఏకపక్షంగా జరిగే అవకాశం లేదు.ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డానే మోడీ తన కేంద్రమంత్రి వర్గంలోకి తీసుకున్నారు. దీంతో.. బీజేపీ కొత్త సారధిని ఎన్నుకునే పనిలో పడింది. ఈ విషయంలోనే మోదీ, ఆర్ఎస్ఎస్ మధ్య కోల్డ్ వార్ నడుస్తోందనే ప్రచారం ఢిల్లీ వర్గాల్లో నడుస్తోంది. మోదీ ఏకపక్ష నిర్ణయాలకు చెక్ పెట్టేలా, వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యం అనే సంకేతాలను పంపేందుకు రాజ్‌నాథ్ సింగ్ లేదా శివరాజ్‌సింగ్ చౌహాన్ పేరును ఆర్ఎస్ఎస్ పరిశీలిస్తోంది. కానీ, మోదీ మాత్రం సునీల్ బన్సాలీ లేదా మహరాష్ట్రకు చెందిన వినోద్ తావ్డేకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని చూస్తున్నారు.ప్రభుత్వం, పార్టీలో ఏక పక్ష నిర్ణయాలు ఉండకుండా చేయాలంటే మోదీ కంటే సీనియర్లు అయిన రాజ్‌నాథ్ సింగ్ లేదా శివరాజ్‌సింగ్ చౌహాన్ ను అధ్యక్షునిగా నియమించాలని ఆర్ఎస్ఎస్ పట్టుబడుతోంది. అవసరమైతే వీరిద్దరూ మోదీ నిర్ణయాలను వ్యతిరేకించేంత బలం ఉన్న నాయకులు. పార్టీలో స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకుంటారని ఆర్ఎస్ఎస్ ఆలోచన. అయితే, మోదీ, అమిత్ షా మాత్రం వీళ్లద్దరికి పార్టీ బాధ్యతలు ఇవ్వకూడదని ఆలోచిస్తున్నారు. మోదీకి శివరాజ్ సింగ్ చౌహాన్ పోటీ అవుతారనే మొన్నటి ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌లో బీజేపీ భారీ మెజార్టీతో గెలిచినా..ఆయనకు సీఎం పగ్గాలు ఇవ్వకుండా కొత్తవారిని తీసుకొచ్చారు. ఇక రాజ్‌నాథ్ సింగ్ గత పదేళ్లుగా కేంద్ర కేబినెట్‌లో ఉన్నప్పటికీ.. మోదీ, అమిత్ షా కంటే తక్కువ పోర్టు పోలియో ఉన్న శాఖలను ఇస్తున్నారు. ఇలా వీరిద్దరినీ మోదీ తొక్కి పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కానీ, మొన్నటి ఎన్నికల్లో బీజేపీ గ్రాఫ్ ఘోరంగా పడిపోవడంతో ఆర్ఎస్ఎస్ రూపంలో మోదీకి ఎదురుగాలి కనిపిస్తోంది. జాతీయ అధ్యక్షుని విషయంలోనే కాకుండా తెలంగాణ పార్టీ బాధ్యతల విషయంలోనూ, మంత్రివర్గం ఏర్పాటులో కూడా ఆర్ఎస్ఎస్ దే పైచేయి కనిపిస్తోంది.నిజానికి తెలంగాణ నుంచి ఈటల రాజేందర్‌ను కేంద్ర కేబినెట్ లో తీసుకుంటారని అంతా భావించారు. అలా అనుకోవడానికి కూడా కారణం లేకపోలేదు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఈటల రాజేందర్ ఒత్తిడితో బండి సంజయ్ ను పార్టీ బాధ్యతల నుంచి తప్పించారు. కాబట్టి.. కేంద్ర పెద్దల దగ్గర ఈటలకు పలకుబడి ఉందని.. అందుకే ఆయన్ని కేంద్ర కేబినెట్‌లోకి తీసుకుంటారని చాలా మంది అనుకున్నారు. కానీ, ఎన్నికల ఫలితాలు అంచనాలను అందుకోలేకపోవడంతో.. ఆర్ఎస్ఎస్ బ్యాక్ గ్రౌండ్ ను బండి సంజయ్‌కు మంత్రి పదవి వరించింది.ఇక.. ఈటల రాజేందర్‌కు పార్టీ పగ్గాలు అప్పగిస్తారని నిన్న, మొన్నటి వరకూ జోరుగా ప్రచారం జరిగినా.. ఇప్పుడు కౌంటర్ కామెంట్స్ కూడా వినిపిస్తున్నారు. ఆర్ఎస్ఎస్ మనసులో రామ్ చందర్ రావు, మనోహర్ రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. 10 రోజుల క్రితం కూడా ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షం అంటే శత్రువు కాదని.. వారికి మాట్లాడే అవకాశం ఇవ్వాలని అన్నారు. అంటే మోదీని ఉద్దేశించే ఈ కామెంట్స్ చేశారని క్లియర్ గా అర్థం అవుతోంది. దీంతో.. ప్రధాని మోదీకి ఆర్ఎస్ఎస్ అడ్డుపుల్లలు వేస్తుందని స్పష్టం అవుతుంది.

# లాస్ వెగాస్‌లో కాల్పుల మోత.....!



అమెరికాలో మరోసారి కాల్పుల మోత మోగింది. లాస్ వెగాస్‌లోని రెండు అపార్ట్‌మెంట్లలో దూరిన ఓ అగాంతకుడు.. విచక్షణ రహితంగా కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో ఐదురుగు ప్రాణాలు కోల్పోయి. అయితే కాల్పులకు పాల్పడిన నిందితుడుని పట్టుకోవడం కోసం పోలీసులు రాత్రి మొత్తం ప్రయత్నించారు. మరుసటి రోజు ఉదయం నిందితుడు ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ముందుగా చెప్పినట్లుగా, నార్త్ లాస్ వెగాస్‌లో మంగళవారం ఉదయం ఒక వ్యక్తి రెండు అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లలో కాల్పులకు తెగబడ్డాడు. కాసా నోర్టే డ్రైవ్‌లోని ఓ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో సోమవారం రాత్రి కాల్పులు జరిగినట్లు పోలీసులకు సమాచారం అందింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులకు దుండగుడి కాల్పుల్లో గాయపడిన ఇద్దరిని గుర్తించారు. సమీపంలోని మరో అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో మరో ముగ్గురు బాధితులు కూడా తుపాకీ గాయాలతో కనిపించారు. ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

# ఈ టీ తాగితే గుండె పోటు ఎన్నటికీ రాదు....?



మనకు డైలీ అనేక రకాల టీలు తాగుతూ ఉంటాము. అయితే వాటిల్లో చాలా వరకు అన్ని టీలు కూడా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలనే అందిస్తాయి. అయితే అలాంటి టీలలో లెమన్ గ్రాస్ టీ కూడా ఒకటి.అయితే దీన్నే నిమ్మ గడ్డి అని కూడా అంటారు.నిజానికి నిమ్మకాయలకు, నిమ్మచెట్లకు, నిమ్మ గడ్డికి సంబంధం లేదు. కానీ నిమ్మగడ్డి అచ్చం నిమ్మకాయలను పోలిన వాసన అనేది వస్తుంది. పైగా గడ్డి మాదిరిగా ఉంటుంది. అందుకే దానికి నిమ్మగడ్డి అని పేరు వచ్చింది. దీన్నే లెమన్ గ్రాస్‌గా పిలుస్తారు.అయితే ఈ టీని తాగడం వల్ల మనం ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. ఇక ఈ టీని ఎలా తయారు చేయాలి.. దీంతో ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి.. పూర్తి వివరాలను ఇప్పుడు మనం ఇప్పుడు తెలుసుకుందాం.ఒక గిన్నెలో నీళ్లు పోసి స్టవ్ మీద ఉంచి బాగా మరిగించుకోవాలి. తరువాత అందులో నిమ్మగడ్డి వేసి మరో 10 నిమిషాలు మరిగించి, ఆవిరి బయటికి రాకుండా మూతపెట్టేయాలి. ఇక కప్పులో తేనె వేసుకొని, ముందుగా మరిగించుకున్న నీటిని అందులోకి వడకట్టుకోవాలి. అప్పుడు పసందైన నిమ్మగడ్డి టీ రెడీ అవుతుంది. ఇక దీన్ని అలాగే గోరు వెచ్చగా ఉండగానే తాగవచ్చు. తేనె వద్దనుకునేవారు ఇందులో బెల్లం కలుపుకుని తాగవచ్చు. ఈ టీని తాగడం వల్ల మనకు చాలా లాభాలు కలుగుతాయి. ఈ లెమన్ గ్రాస్ టీలో సిట్రల్ జెరేనియల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇక ఇది గుండె జబ్బులు రాకుండా చూస్తుంది. హార్ట్ ఎటాక్ రాకుండా మనల్ని రక్షిస్తుంది. అలాగే ఈ లెమన్ గ్రాస్ టీ యాంటీ క్యాన్సర్ లక్షణాలను కలిగి ఉంటుంది.పైగా దీన్ని తాగడం వల్ల క్యాన్సర్ కణాల పెరుగుదల ఆగిపోతుంది. దీంతో మనం క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చు.ఇంకా అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇంకా అలాగే లెమన్ గ్రాస్ టీ తాగితే పొట్టలో అల్సర్లు తగ్గిపోతాయి. బీపీ తగ్గుతుంది. అధిక బరువు తగ్గుతారు. కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులోకి వస్తాయి. జీవక్రియలు నియంత్రించబడతాయి. దీంతో శరీరంలో పేరుకుపోయిన వ్యర్థాలు ఈజీగా బయటకు వెళ్లిపోతాయి.

# ఎక్కువ తాగితే ఘోరమైన చావు పక్కా...?



కూల్ డ్రింక్స్‌ను తాగడం వల్ల రిఫ్రెష్ భావన కలుగుతుంది. కానీ అది కొద్దిసేపే. కానీ ఎక్కువ కాలం అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. కూల్ డ్రింక్స్ ఎక్కువ తాగితే జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. అందువల్ల వికారం, విరేచనాలు వంటి సమస్యలు ఎక్కువయ్యే అవకాశాలు ఉంటాయి.ఇంకా అలాగే ఎముకలు గుల్లగా మారి బలహీనంగా తయారవుతాయి. చాలా త్వరగా లేదా సులభంగా ఎముకలు విరిగిపోయే అవకాశాలు ఉంటాయి. ఈ కూల్ డ్రింక్స్‌ను ఎక్కువగా తాగితే మన శరీరం మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను సరిగ్గా శోషించుకోలేదు. దీంతో పోషకాహార లోపం అనేది వస్తుంది.

ఇంకా అలాగే కడుపులో మంట, అసిడిటీ, గ్యాస్ సమస్యలు వస్తాయి.కూల్ డ్రింక్స్‌ను అతిగా తాగితే శరీరంలో సోడియం ఎక్కువగా చేరుతుంది. ఖచ్చితంగా ఇది కిడ్నీలపై భారం పడేలా చేస్తుంది. దీంతోపాటు బీపీ పెరుగుతుంది. ఇలా చాలా రకాల అనర్థాలు కలిగే అవకాశాలు ఉంటాయి. కాబట్టి కూల్ డ్రింక్స్‌ను తాగేటప్పుడు ఈ విషయాలను తప్పనిసరిగా గుర్తుంచుకోండి. లేదంటే ఖచ్చితంగా చేతులారా మీ ఆరోగ్యాన్ని మీరే పాడు చేసుకున్న వారు అవుతారు. ఆ తరువాత బాధపడీ ఎలాంటి ప్రయోజనం ఉండదు.కూల్ డ్రింక్స్‌లో కెఫీన్ అధికంగా ఉంటుంది. ఇది మన శరీరంలో విపరీత మార్పులకు కారణం అవుతుంది. ముఖ్యంగా నిద్ర పట్టకుండా చేస్తుంది. కూల్ డ్రింక్స్‌ను అతిగా తాగడం వల్ల నిద్రలేమి సమస్య వస్తుంది. రాత్రిపూట అసలు నిద్రించలేరు. అందువల్ల వీటికి దూరంగా ఉండాలి. ఇక ఈ డ్రింక్స్‌ను తాగడం వల్ల వాటిల్లో అధికంగా ఉండే చక్కెర మన శరీరంలోకి చేరుతుంది. ఇది డయాబెటిస్‌ను కలగజేస్తుంది. దీంతోపాటు అధికంగా బరువు పెరిగే చాన్స్ ఉంటుంది. ఇది గుండె, లివర్‌కు ఏమాత్రం మంచిది కాదు. ఆయా భాగాలకు చెందిన జబ్బులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.అందుకే కూల్ డ్రింక్స్‌ను ఎక్కువగా తాగడం అంత మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కూల్ డ్రింక్స్ మన ఆరోగ్యానికి హాని చేస్తాయని, వీటిని ఎప్పుడో ఒకసారి అయితే ఫర్వాలేదు కానీ తరచూ తాగకూడదని వారు అంటున్నారు.

# అన్నం నానబెట్టి వండుతున్నారా...?




అన్నం వండేముందు చాలా మంది నీటిలో కాసేపు నానబెట్టిన తర్వాత వండుతారు. ఇలా వండటం వల్ల ప్రయోజనాలు చేకూరుతాయని.. అన్నం త్వరగా ఉడుకుతుందని అనుకుంటారు. మరి నానబెట్టి అన్నం వండటం వల్ల ఏమైనా ప్రయోజనాలు ఉన్నాయా లేదా అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.మైక్రోవేవ్ ఓవెన్, కరెంట్ రైస్ కుక్కర్ లలో వండుతూ అప్డేట్ జిందగీ అనుకుంటున్నారు. కానీ వీటి వల్ల వచ్చే సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదు. బియ్యం ఉడికించే ముందు నీటిలో నానబెట్టడం వల్ల ప్రయోజనాలు ఉంటాయి అంటున్నారు నిపుణులు. ఇలా వండితే మంచి నిద్ర వస్తుందట. జీర్ణవ్యవస్థ కూడా ఆరోగ్యంగా ఉంటుందట. అయితే నానబెట్టి వండటం వల్ల బియ్యంలోని పోషకాలు బాగా గ్రహిస్తాయట. అంతేకాదు గ్లైసెమిక్ ఇండెక్స్ స్థాయి కూడా ప్రభావితం అవుతుందట. ఆహారంలోని కార్బోహైడ్రేట్లు రక్తంలో చక్కెర స్థాయిలను ఎంత త్వరగా పెంచుతుందనేది జీఐ స్థాయి తెలుపుతుందట. ఇక ఈ సంప్రదాయ పద్దతిలో అన్నం వండటం వల్ల ఎంజైమాటిక్ విచ్చిన్నం అవుతుందట. ఈ ప్రాసెస్ వల్ల బియ్యంలోని సంక్లిష్ట కార్బోహైడ్రేట్‌లను సాధారణ చక్కెరలుగా విడిపోతాయట. ఇలా వండటం వల్ల మధుమేహ రోగులకు ప్రయోజనకరం. కొంతమంది బియ్యాన్ని నీళ్లలో 3-4 గంటల పాటు నానబెడతారు.ఎక్కువ సేపు నానబెట్టడం వల్ల బియ్యంలోని విటమిన్లు, మినరల్స్ నీటిలో కరిగిపోతాయట. అంటే బియ్యంలో ఉండే పోషకాలు నశిస్తాయి. బియ్యాన్ని 15 నుంచి 20 నిమిషాలు మాత్రమే నానబెట్టాలి. అలాగే నీళ్లతో బాగా కడగాలి.

# బ్రౌన్ షుగర్ వల్ల ఇన్ని ఆరోగ్య ప్రయోజనలా..!



ఇటీవలి సంవత్సరాలలో బ్రౌన్ షుగర్ వాడడం వల్ల వాటి ప్రయోజనాల కారణంగా తెల్ల చక్కెరకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా ప్రజాదరణ పొందింది. రెండు చక్కెరలు చెరకు నుండి తీసుకోబడినప్పటికీ బ్రౌన్ షుగర్ లో మొలాసిస్ ఉంటుంది. ఇది దానికి దాని ప్రత్యేకమైన రంగు, రుచిని ఇస్తుంది. కానీ దాని తీపి రుచికి మించి, బ్రౌన్ షుగర్ వివిధ రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది మీ ఆహారంలో విలువైన పోషకంగా ఉంటుంది. బ్రౌన్ షుగర్ వాడడం వల్ల కలిగే ప్రయోజనాలు చూస్తే.. యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి:బ్రౌన్ షుగర్లో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలో హానికరమైన ఫ్రీ రాడికల్స్ తో పోరాడటానికి సహాయపడతాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. ఖనిజాల మూలం:ప్రాసెసింగ్ సమయంలో పోషకాలను తొలగించే తెల్ల చక్కెర వలె కాకుండా.. బ్రౌన్ షుగర్ కాల్షియం, పొటాషియం, ఐరన్ వంటి కొన్ని సహజ ఖనిజాలను కలిగి ఉంటుంది. ఈ ఖనిజాలు మంచి ఆరోగ్యాన్ని, మొత్తం శ్రేయస్సును కాపాడుకోవడానికి చాలా అవసరం. తక్కువ గ్లైసెమిక్: తెల్ల చక్కెరతో పోలిస్తే బ్రౌన్ షుగర్ తక్కువ గ్లైసెమిక్‌ను కలిగి ఉంటుంది. అంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలలో నెమ్మదిగా, స్థిరమైన పెరుగుదలకు కారణమవుతుంది. డయాబెటిస్ ఉన్నవారికి లేదా వారి బరువును నియంత్రించుకోవాలనుకునే వారికి ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. ఆరోగ్యమైన జీర్ణక్రియ:గోధుమ చక్కెరలోని మొలాసిస్ కంటెంట్ సహజ భేదిమందుగా పనిచేస్తుంది. ఆరోగ్యకరమైన జీర్ణక్రియ, ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గించడానికి, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. బూస్టెడ్ ఇమ్యూన్ సిస్టమ్: బ్రౌన్ షుగర్లోని యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. శరీరానికి అంటువ్యాధులు, అనారోగ్యాలతో పోరాడటం సులభం చేస్తుంది. మెరుగైన చర్మ ఆరోగ్యం: కొన్ని అధ్యయనాలు బ్రౌన్ షుగర్ తీసుకోవడం వల్ల వాపును తగ్గించడం, కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహించడం ద్వారా చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందని సూచిస్తున్నాయి.

# నీళ్లను ఇలా తాగితే బరువు త్వరగా తగ్గుతారా?



మానవ శరీరంలో ఎక్కువ శాతం నీటిని కలిగి ఉంటుంది.. శరీరాన్ని ఎప్పుడూ హైడ్రెడ్ గా ఉంచాలని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఎక్కువగా నీటిని తాగుతూ ఉండాలి..నీరు ఎక్కువగా తాగడం వల్ల బరువు అదుపులో ఉంటుందనేది నిజమేనా? నిజానికి నీరు తాగడం వల్ల శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. నీరు తాగడం వల్ల కేలరీలు కూడా వేగంగా కరిగిపోతాయని అంటున్నారు.. మరి ఇందులో నిజమెంత ఉందో తెలియాలంటే కాస్త వివరంగా తెలుసుకుందాం.మామూలుగా నీటిని రోజుకు మూడు నుంచి నాలుగు లీటర్లు వరకు తాగాలని నిపుణులు చెబుతున్నారు.. మీరు బరువు తగ్గాలని ఆలోచిస్తున్నట్లయితే, సరైన పద్ధతిలో నీరు త్రాగండి. మీరు బరువు తగ్గాలనుకుంటే, ఆహారం తీసుకున్న అరగంట తర్వాత లేదా తినడానికి 2 గంటల ముందు ఎల్లప్పుడూ నీరు త్రాగాలి.. నీళు తాగితే ఎక్కువ సేపు కడుపు నిండిన భావన కలుగుతుంది.. అతిగా తినకుండా ఉంటారు. మీరు పరిమితుల్లో తినేటప్పుడు, బరువు పెరిగే ప్రమాదం తగ్గుతుంది.

# మానసిక ఆనందం పెంచే ఆహారాలు....

ఎక్కడ కొంటే దొరుకుతుంది మానసిక ఆనందం, ఎక్కడికి వెళ్తే వస్తుంది అంటూ వెతికే రోజులు వస్తాయి కావచ్చు కదా. ఫుల్ బిజీ, పక్కన అయిన వాళ్లు ఉండరు. ఉన్న వాళ్లు నాశనం కోరుకుంటారు. నక్క జిత్తుల స్నేహాలు. అందుకే మనుషులు, మనస్తత్వాలు, ఆలోచనలు మారాలి అంటున్నారు నిపుణులు. ఆలోచనల గురించి పక్కన పెడితే కొన్ని ఆహారాలు తినడం వల్ల కూడా మానసిక ఆనందం దొరుకుతుందట. ఇంతకీ అవేంటి అనుకుంటున్నారా? డార్క్ చాక్లెట్స్: చాక్లెట్స్ అంటే ఇష్టం లేని వారు ఉంటారా? చాలా మందికి ఇష్టమే. అందులో డార్క్ చాక్లెట్స్ అంతే మరింత ఇష్టం. వీటిని తింటే ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు తగ్గించడంలో డార్క్ చాక్లెట్లు పనిచేస్తాయి. వీటిలోని ఫ్లేవనాయిడ్స్, కోకో జ్ఞాపకశక్తిని మెరుగు పరుస్తాయి. మంచి మూడును కూడా తెస్తాయి ఈ చాక్లెట్లు.గుమ్మడి గింజలు, బ్లూబెర్రీ:గుమ్మడి గింజల్లో ఐరన్, మెగ్నీషియం, జింక్, కాపర్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి మెదడు ఆరోగ్యాన్ని రక్షిస్తాయి. మానసికంగా కూడా బలంగా మారుస్తాయి ఈ గుమ్మడి గింజలు. బ్లూబెర్రీల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ ఉంటాయి. ఇవి నాడీ సంబంధ సమస్యలు రాకుండా చూస్తాయి. అంతేకాదు మెదడు ఆరోగ్యాన్ని కూడా రక్షిస్తుంటాయి. మనసును ఉల్లాసంగా ఉంచడంలో సహాయం చేస్తాయి.కొవ్వు చేపలు, బ్రకోలీ:మాకరెల్, సాల్మోన్, సార్డైన్స్ వంటి కొవ్వు ఉండే చేపల్లో ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువ ఉంటాయి. ఇవి మూడ్ ను మార్చి ఉల్లాసంగా మారుస్తాయి. బ్రకోలీలో విటమిన్ కె, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉ



ంటాయి. ఇవి మెదడును చురుగ్గా మార్చడంలో సహాయం చేస్తాయి. మానసిక ఆరోగ్యాన్ని కూడా పెంచుతుంది. పసుపు, నారింజ: పసుపులో కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది మెదడును చురుగ్గా మార్చుతుంది. మతిమరుపు వంటి సమస్యలను కూడా రాకుండా చూస్తుంది పసుపు. నారింజ పండ్లలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి మంచి మూడ్ ను తెప్పిస్తాయి.ఆకుకూరలు, గింజలు:మానసికంగా బలంగా ఉండటం కోసం మీ డైట్ లో ఆకుకూరలు చేర్చడం చాలా అవసరం. వీటిలోని పొటాషియం, కాల్షియం, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. జీడిపప్పు, వాల్ నట్స్, హేజిల్ నట్స్ వంటి గింజల్లో కూడా ఒమెగా- 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువ ఉంటాయి.ఈ గింజలు మెదడు పనితీరును మెరుగు చేస్తాయి.. మానసికంగా దృఢంగా ఉంచడంలో సహాయం చేస్తాయి.

# ఆ రెండింటిని కలిపి తీసుకుంటే ఆ సమస్యలు దూరం..!



ఈరోజుల్లో ఆహారపు అలవాట్లు, అలాగే వాతావరణంలో మార్పుల వల్ల అనేక రకాల అనారోగ్య సమస్యలు వెంటాడుతూ ఉంటాయి.. అందుకే మన వంట గదిలో ఉండే కొన్నిటితో కొన్ని సమస్యలకు చెక్ పెట్టొచ్చు అని నిపుణులు చెబుతున్నారు.అందులో ఒకటి సోంపు.. ఈ సోంపు వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో మనం చూసే ఉంటాము.. కానీ పటికను కలిపి తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి చాలా మందికి తెలియదు.. ఈ రెండింటిని కలిపి తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం..మాములుగా సోంపులో కాల్షియం, సోడియం, ఐరన్ మరియు పొటాషియం,జింక్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు సమృద్ధిగా ఉంటాయి. అలాగే పటికలో కూడా ఎన్నో పోషకాలు ఉన్నాయి.. అందులో ఐరన్,కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్ వంటివి సమృద్ధిగా ఉంటాయి. చాలా మంది భోజనం అయ్యాక సోంపు,పటికబెల్లం కలిపి తీసుకుంటారు.. వీటి వల్ల ఉదర సమస్యలు పూర్తిగా దూరం అవుతాయి.. గ్యాస్, ఏసిడిటి వంటి సమస్యల నుంచి వెంటనే ఉపశమనం కలుగుతుంది.. రక్తహీనత సమస్యతో బాధపడేవారికి మంచి ఎంపిక అని చెప్పవచ్చు.. కంటి సమస్యలను దూరం చెయ్యడంలో ఈ రెండు బేషుగ్గా పనిచేస్తాయి.. అలసట,ఒత్తిడిగా ఉన్నప్పుడు సోంపు,పటికబెల్లం కలిపి తింటే ఒత్తిడి తగ్గి ప్రశాంతత కలుగుతుంది. శరీరంలో వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది.. సీజనల్ వ్యాధులను దూరం చేస్తుంది.

# కార్తీ సరసన అషికాకి ఛాన్స్..



నాగార్జున 'నాసామిరంగ'తో తెలుగు ప్రేక్షకుల మనసుల్ని దోచేసింది కన్నడ కస్తూరి ఆషికా రంగనాథ్. అయితే.. అవకాశాలు మాత్రం ఈ ముద్దుగుమ్మకు అనుకున్న స్థాయిలో రాలేదనే చెప్పాలి. ప్రస్తుతానికి తెలుగులో చిరంజీవి 'విశ్వంభర'లో కీలక పాత్ర పోషిస్తున్నదని సమాచారం. ఇదిలావుంటే.. ఇతర భాషల్లో అషికాకు అవకాశాలు బాగానే ఉన్నాయి. కన్నడలో రెండుమూడు సినిమాలు చేస్తున్న ఈ అందాలభామ.. తాజాగా తమిళంలో ఓ భారీ ఆఫర్‌ని దక్కించుకుంది. ఆ సినిమానే 'సర్దార్ 2'. కార్తీ కథానాయకుడిగా రూపొందిన 'సర్దార్' తమిళనాట భారీ విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఆ సినిమాకు సీక్వెల్‌గా 'సర్దార్ 2'ను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు పీఎస్ మిత్రన్. ఇందులో హీరోయిన్‌గా నటించే ఛాన్స్‌ను కొట్టేసింది అషికా రంగనాథ్. అంతేకాక, సిద్దార్థ్ హీరోగా నటిస్తున్న 'మిస్ యు' సినిమాలో కూడా నటిస్తున్నది అషికా. ఇవి విజయాలు సాధిస్తే కోలీవుడ్‌లో ఈ అందాలభామకు మంచిరోజులొచ్చినట్టే.

# స్పీడ్‌గా నిఖిల్ 'స్వయంభూ' షూటింగ్



నిఖిల్ 'కార్తికేయ 2ః, '18 పేజెస్', 'స్పై' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ ను అందుకున్నాడు. ప్రస్తుతం ఈయన భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో 'స్వయంభూ' అనే సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఈ సినిమా ను భారీ బడ్జెట్ తో ఠాగూర్ మధు నిర్మిస్తున్నాడు. కొన్ని కారణాల వల్ల ఆలస్యంగా సాగుతున్న స్వయంభూ సినిమా షూటింగ్ ప్రస్తుతం మారేడుమిల్లి ప్రాంతంలో జరుగుతుంది. అటవీ ప్రాంతంకు సంబంధించిన షూటింగ్ ను నిర్వహిస్తున్నారు అంటూ యూనిట్ సభ్యుల ద్వారా సమాచారం అందుతోంది. నిఖిల్ తో పాటు ఇతర చిత్ర యూనిట్ సభ్యులు ఈ షెడ్యూల్ లో పాల్గొంటున్నారట. ఈ షెడ్యూల్ కోసం ప్రత్యేకంగా భారీ సెట్ నిర్మాణం జరిగిందట. రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తున్న ఈ సినిమా కోసం ఎమ్ ప్రభాకరన్ ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నాడు. ఈ సినిమాలో నిఖిల్ కు జోడీగా సంయుక్త మీనన్ నటిస్తున్న విషయం తెల్సిందే. భారీ అంచనాల నడుమ విభిన్నమైన కాన్సెప్ట్ తో ఈ సినిమాను దర్శకుడు భరత్ రూపొందిస్తున్నాడు. నిఖిల్ గత సినిమాల ఫలితాల నేపథ్యంలో ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. నిఖిల్ ఈ సినిమాతో ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు రావాలని భావించినప్పటికి కూడా షూటింగ్ ఆలస్యం అవుతున్న కారణంగా ఈ ఏడాది విడుదల సాధ్యమేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విడుదల విషయంలో త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయి.





# బ్లాక్ డ్రెస్ లో జాన్వీ స్టన్నింగ్ లుక్స్ ..!

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ పారిస్ హాట్ కోచర్ వీక్ లో సందడి చేసింది. పారిస్ కోచర్ వీక్‌లో ర్యాంప్ పై అందాలు ఆరబోస్తూ అందరిని ఆకట్టుకుంది. బ్యూటిఫుల్ బ్లాక్ హనీమూన్ సూట్ లో జాన్వీ అందాలు నెట్టింట వైరలవుతున్నాయి. ఇండియన్ ఫ్యాషన్ డిజైనర్ రాహుల్ మిశ్రా కొత్త ఫ్యాషన్ కలెక్షన్ 'ఔరా'కి ప్రాతినిధ్యం వహిస్తూ ర్యాంప్‌పై నడిచింది. జాన్వీ మినిమల్ మేకప్, అందమైన హనీమూన్ షూట్‌లో ర్యాంప్ పై ధగ ధగ మెరిసిపోతూ అందరినీ ఆకట్టుకుంది. మొదట అనన్య పాండే రిప్రెజెంట్ చేసింది. అందాల భామ జాన్వీ ప్రస్తుతం బాలీవుడ్ తో పాటు టాలీవుడ్ లోనూ తన క్రేజ్ పెంచుకునే పెంచుకునేందుకు రెడీ అవుతోంది.



# భారత్, చైనాల్లోని ఫార్మా యూనిట్ల తనిఖీల తీరుపై ఎన్నో అనుమానాలు



**వాషింగ్టన్ :** చైనా, భారత్‌లోని ఫార్మా కంపెనీల యూనిట్ల తనిఖీల తీరుతెన్నులపై యూఎస్‌ఎఫ్‌డీఏ (అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ)ను అమెరికా చట్ట సభలోని ముగ్గురు సభ్యులు నిలదీశారు. 2014 జనవరి నుంచి 2024 ఏప్రిల్ మధ్య కాలంలో ఈ రెండు దేశాల్లోని ఫార్మా యూనిట్లను యూఎస్‌ఎఫ్‌డీఏ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేసి రూపొందించిన నివేదికలు ఆశ్చర్యాన్ని, అనుమానాలను కలిగించే విధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఒక ఇన్‌స్పెక్టర్ భారతదేశంలో నిర్వహించిన 24 తనిఖీల్లో ఒక్కదాంట్లో కూడా సమస్యలను గుర్తించలేదని తెలిపారు. మరొక ఇన్‌స్పెక్టర్ చైనాలో నిర్వహించిన 23 తనిఖీల్లో 20 తనిఖీల్లో ఎటువంటి సమస్యలు లేవని నివేదికలు ఇచ్చినట్లు, అదే సమయంలో స్వదేశంలో (యూఎస్‌లో) నిర్వహించిన తనిఖీల్లో సగానికి సగం వ్యతిరేక నివేదికలు ఇచ్చినట్లు వివరించారు. హౌస్ ఎనర్జీ అండ్ కామర్స్ కమిటీ ఛైర్ కాథే మెక్‌మోరిస్ రోడ్జర్స్, హెల్త్ సబ్‌కమిటీ ఛైర్ బ్రెట్ గుథ్‌రీ, ఓవర్‌సైట్ అండ్ ఇన్వెస్టిగేషన్స్ ఛైర్ మోర్గాన్ గ్రిఫిత్ ఈ మేరకు యూఎస్‌ఎఫ్‌డీఏ కమిషనర్ రాబర్ట్ కాలిఫ్‌కు ఈ నెల 21న ఒక లేఖ రాశారు. ఎఫ్‌డీఏ ప్రమాణాల్లోని లోపాలను, సంస్థాగత బలహీనతలను ఈ తనిఖీలు ప్రతిబింబిస్తున్నాయని ఆ లేఖలో పేర్కొన్నారు. 'ఈ తనిఖీల ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయి. ఎంతో వైవిధ్యం కనిపిస్తోంది. కొంతమంది ఎఫ్‌డీఏ ఇన్‌స్పెక్టర్లు తాము నిర్వహించిన ప్రతి తనిఖీలో ఏదో ఒక లోపాన్ని కనుగొన్నారు. మరికొందరు ఇన్‌స్పెక్టర్లు అంతా బాగానే ఉన్నట్లు నివేదికలు ఇచ్చారు. ఏదైనా సమస్యను గుర్తించడం ఎంతో అరుదుగానే జరిగింద'ని పేర్కొన్నారు. ఒక ఇన్‌స్పెక్టర్ భారతదేశంలో నిర్వహించిన 24 తనిఖీల్లో ఒక్కదాంట్లో కూడా సమస్యలను గుర్తించలేదని తెలిపారు. మరొక ఇన్‌స్పెక్టర్ చైనాలో నిర్వహించిన 23 తనిఖీల్లో 20 తనిఖీల్లో ఎటువంటి సమస్యలు లేవని నివేదికలు ఇచ్చినట్లు, అదే సమయంలో స్వదేశంలో (యూఎస్‌లో) నిర్వహించిన తనిఖీల్లో సగానికి సగం వ్యతిరేక నివేదికలు ఇచ్చినట్లు వివరించారు. 'చైనా, భారతదేశాల్లో అనుసరిస్తున్న నాణ్యతా ప్రమాణాలు, జీఎంపీ (గుడ్ మానుఫ్యాక్చరింగ్ ప్రాక్టీసెస్) ప్రమాణాల విషయంలో సందేహాలు ఉన్న తరుణంలో ఎఫ్‌డీఏ ఇన్‌స్పెక్టర్ల తనిఖీల్లో ఇటువంటి వైవిధ్యం ఉండటం ఆశ్చర్యకరం' అని పేర్కొన్నారు. మరోవక్క 16 మంది ఇన్‌స్పెక్టర్లు భారతదేశంలో చేపట్టిన 325 తనిఖీల్లో.., ప్రతి తనిఖీలోనూ లోపాలు గుర్తించినట్లు తెలిపారు.

# సెక్షన్ 80సి పరిమితి ఈసారైనా పెరిగేనా...?

ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు సెక్షన్ 80సి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. బడ్జెట్ వచ్చిన ప్రతిసారీ వేతన జీవులు ఆశగా ఎదురుచూసే వాటిలో శ్లాబుల సవరణ ఒకటైతే..రెండోది సెక్షన్ 80సి రెండోది. కేంద్రం పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో మరోసారి ఈ అంశం తెరపైకి వచ్చింది. ఈ సారైనా 80సి పరిమితి పెంచుతారా? అని మధ్యతరగతి ఉద్యోగులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 80సి కింద రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు పొందొచ్చు. వ్యక్తిగత ఆదాయపు పన్ను భారాన్ని తగ్గించుకోవడానికి ఈ మినహాయింపును చాలా మంది వినియోగించుకుంటూ ఉంటారు. పాత పన్ను విధానంలో మాత్రమే ఈ సెక్షన్ కింద మినహాయింపులు పొందొచ్చు. అయితే, చివరిసారిగా 2014లో సెక్షన్ 80సి పరిమితిని సవరించారు. మోదీ ప్రభుత్వం తొలిసారి అధికారంలోకి వచ్చాక నాటి ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ రూ.లక్ష నుంచి రూ.1.50 లక్షలకు పెంచారు. 10 ఏళ్లుగా ఆ మొత్తాన్ని సవరించలేదు. దశాబ్దం పూర్తయిన సందర్భంగా ఈసారైనా పరిమితిని పెంచుతారా? అని వేతన జీవులు ఆశగా ఎదురుచూస్తున్నారు. గృహ రుణాలు, జీవిత బీమా పాలసీలతో పాటు పీపీఎఫ్, ఈపీఎఫ్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్, నేషనల్ పెన్షన్ స్కీమ్, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్, బ్యాంకులు, పోస్టాఫీసుల్లో చేసే 5 ఏళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఈఎల్‌ఎస్‌ఎస్ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు ఈ సెక్షన్ పరిధిలోకి వస్తాయి. ఒకవేళ పెట్టుబడుల పరిమితి రూ.1.50 లక్షలు దాటినా రూ.1.5 లక్షల వరకే మినహాయింపులకు అనుమతిస్తారు. ఏడాదిలో ఒక వ్యక్తికి అందే మొత్తం స్థూల ఆదాయంలో సెక్షన్ 80సిని మినహాయించాక పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని లెక్కిస్తారు. అయితే, ఈ పదేళ్లలో వ్యక్తుల ఆదాయాలు భారీగా పెరిగాయి. ఆ మేర పరిమితి పెరగాలని వేతన జీవులు కోరుకుంటున్నారు.




ఈ పరిమితి పెరిగితే పన్ను భారం తగ్గి.. ఆ మేర పొదుపు పెంచుకోవడానికి వీలు పడుతుంది. అందుకే ఈ పరిమితిని పెంచాలని పలువురు కోరుతున్నారు.

# త్వరలో నెట్‌ఫ్లిక్స్‌లో ఫ్రీ ప్లాన్....!





ప్రముఖ స్ట్రీమింగ్ వేదిక 'నెట్‌ఫ్లిక్స్' తన సబ్‌స్క్రైబర్ బేస్‌ను పెంచుకునే దిశగా దూసుకెళుతోంది.ఇందులో భాగంగా 'ఫ్రీ ప్లాన్'ను తీసుకురావాలనుకుంటోంది. అంటే ఒక్క రూపాయి కూడా మీరు చెల్లించాల్సిన అవసరం ఉండదు. అయితే కంటెంట్‌ను చూడాలంటే మాత్రం యాడ్స్‌ను కూడా చూడాల్సి ఉంటుంది. ఎంపిక చేసిన మార్కెట్లలో ఫ్రీ ప్లాన్‌ను తీసుకొస్తారని ఓ నివేదిక పేర్కొంది. ఆసియా, యూరోపియన్ దేశాల్లో ఫ్రీ ప్లాన్‌ను తీసుకురావాలని నెట్‌ఫ్లిక్స్ భావిస్తున్నట్లు బ్లూమ్‌బెర్గ్ నివేదిక తెలిపింది. టీవీ ఛానెల్స్ ఉచితంగా లభిస్తున్న దేశాల్లో ఈ ప్లాన్‌ను ప్రవేశపెట్టాలని చూస్తోందట. ఏ దేశాల్లో తీసుకొస్తారనేది మాత్రం బ్లూమ్‌బెర్గ్ వెల్లడించలేదు. కెన్యాలో ఈ ప్లాన్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించిన నెట్‌ఫ్లిక్స్.. ఆపై నిలిపివేసింది. అమెరికాలో మాత్రం ఈ ప్లాన్‌ను తీసుకొచ్చే ఉద్దేశం లేదని బ్లూమ్‌బెర్గ్ పేర్కొంది.నెట్‌ఫ్లిక్స్ తన సబ్‌స్క్రైబర్‌లను పెంచుకోవడంలో భాగంగానే ఈ వ్యూహం ఈ ప్లాన్‌ను అమలు చేస్తుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎవరైతే డబ్బులు చెల్లించి కంటెంట్‌ను వీక్షించలేరో.. వారిని యాడ్స్‌తో కూడిన ఫ్రీ ప్లాన్ ద్వారా చేరువ అవ్వాలని భావిస్తోందట. దాంతో ప్రకటనల ఆదాయం కూడా పెరగనుంది. యూట్యూబ్ ఓ వైపు ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌ను పెంచుకోవడంపై దృష్టిసారిస్తుండగా.. అడ్వర్టైజ్‌మెంట్ ఆదాయాన్ని పెంచుకోవడంపై నెట్‌ఫ్లిక్స్ ఫోకస్ చేస్తోంది. ఈ ప్లాన్‌పై అధికారికంగా నెట్‌ఫ్లిక్స్ ఎలాంటి ప్రకటనా చేయలేదు.

# అదానీ రూ.1.3 లక్షల కోట్ల పెట్టుబడులు...!




**అహ్మదాబాద్ :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అదానీ గ్రూపు తన వ్యాపార కంపెనీల్లో రూ.1.3 లక్షల కోట్ల మేర పెట్టుబడులు పెట్టాలని ప్రణాళికగా పెట్టుకుంది.ఓడరేవుల దగ్గర నుంచి ఇంధనం, విమానాశ్రయాలు, కమొడిటీలు, సిమెంటు, మీడియా.. ఇలా పలు వ్యాపారాలను అదానీ గ్రూపు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ వ్యాపారాల వృద్ధి నిమిత్తం రాబోయే 7-10 ఏళ్లలో 100 బిలియన్ డాలర్ల (సుమారు రూ.8,30,000 కోట్లు) మేర పెట్టుబడులు పెట్టాలని ఇప్పటికే అదానీ గ్రూపు నిర్ణయించుకుంది. ఇందులో భాగంగా ఈ నిధులను వెచ్చించనున్నట్లు తెలుస్తోంది. ఇందులో 70 శాతం నిధులను అంతర్గతంగా సమీకరించనుండగా.. మిగిలిన మొత్తం రుణ రూపేణా ఉంటుందని అదానీ గ్రూపు ముఖ్య ఆర్థిక అధికారి (సీఎఫ్‌ఓ) జుగేషిందర్ రాబీ సింగ్ తెలిపారు. ఈ ఏడాదిలో గడువు తీరిపోనున్న 3-4 బిలియన్ డాలర్ల రుణాన్ని కూడా రీఫైనాన్స్ చేసేందుకు గ్రూపు యోచన చేస్తోందని పేర్కొన్నారు. అలాగే ప్రాజెక్ట్ ఫైనాన్స్ కింద 1 బిలియన్ డాలర్ల రుణాన్ని తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఈ ఏడాది పలు ప్రాజెక్టుల్లో చాలా వరకు పూర్తవుతాయని సింగ్ తెలిపారు. పునరుత్పాదక విద్యుత్ సంస్థ అదానీ గ్రీన్ 6-7 గిగావాట్ల ప్రాజెక్టును పూర్తి చేయనుండగా.. సోలార్ వేఫర్ తయారీ యూనిట్ కార్యకలాపాలూ మొదలయ్యాయి. ముంబయిలో కొత్త విమానాశ్రయం కూడా పూర్తవుతుందని ఆయన తెలిపారు. పునరుత్పాదక విద్యుత్‌పై రూ.2 లక్షల కోట్లు: 2030 నాటికి అదనంగా 40 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించేందుకు రూ.2 లక్షల కోట్ల మేర పెట్టుబడులు పెట్టాలని అదానీ గ్రూపు భావిస్తోంది. ప్రస్తుతం సౌర, పవన విద్యుత్ లాంటి పునరుత్పాదక మార్గాల ద్వారా 10 గిగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తోంది. ఏటా 6-7 గిగావాట్ల మేర పెంచుతూ 2030 కల్లా తన మొత్తం పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యాన్ని 50 గిగావాట్లకు చేర్చనుంది. ఒక్కో మెగావాట్‌కు రూ.5 కోట్లు చొప్పున ఖర్చవుతుందని భావించి 40 గిగావాట్లకు రూ.2 లక్షల కోట్ల మేర పెట్టుబడులు పెట్టాలని అనుకుంటున్నట్లు అదానీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాగర్ అదానీ తెలిపారు. ఇందులో భాగంగా ఈ నిధులను వెచ్చించనున్నట్లు తెలుస్తోంది. ఇందులో 70 శాతం నిధులను అంతర్గతంగా సమీకరించనుండగా.. మిగిలిన మొత్తం రుణ రూపేణా ఉంటుందని అదానీ గ్రూపు ముఖ్య ఆర్థిక అధికారి (సీఎఫ్‌ఓ) జుగేషిందర్ రాబీ సింగ్ తెలిపారు. ఈ ఏడాదిలో గడువు తీరిపోనున్న 3-4 బిలియన్ డాలర్ల రుణాన్ని కూడా రీఫైనాన్స్ చేసేందుకు గ్రూపు యోచన చేస్తోందని పేర్కొన్నారు. అలాగే ప్రాజెక్ట్ ఫైనాన్స్ కింద 1 బిలియన్ డాలర్ల రుణాన్ని తీసుకోనున్నట్లు వెల్లడించారు.

# వాహనదారులకు హీరో కంపెనీ షాక్..




హీరో మోటోకార్ప్ నుంచి ద్విచక్రవాహనాలకు మన దేశంలో మంచి డిమాండే ఉంటుంది. ముఖ్యంగా స్ప్లెండర్, ప్యాషన్, గ్లామర్ వంటి బైక్ లతో పాటు ప్లెజర్ వంటి స్కూటర్లు కూడా మార్కెట్లో తన స్థానాన్ని నిలిబెట్టుకున్నాయి. ఇప్పుడు ముఖ్యమైన అప్ డేట్ ను హీరో మోటోకార్ప్ అందించింది. జూలై 1 నుంచి భారత మార్కెట్లో అందిస్తున్న మొత్తం శ్రేణి మోటార్ సైకిళ్లు, స్కూటర్ల ధరలను పెంచనున్నట్లు ప్రకటించింది. హీరో స్ప్లెండర్, హీరో ప్యాషన్, హీరో గ్లామర్ వంటి అత్యధికంగా అమ్ముడయ్యే ద్విచక్ర వాహనాలతో సహా హీరో మోటోకార్ప్ అందించే అన్ని మోడళ్లపై ధరల పెంపు ప్రభావం చూపుతుంది. హీరో మోటోకార్ప్ బ్రాండ్ నుంచి అన్ని మోటార్ సైకిళ్లు, స్కూటర్ల ధరలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని కంపెనీ విడుదల చేసిన అధికారిక పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసింది. ధరల పెరుగుదల రూ.1,500 వరకు ఉంటుందని.. అయితే అది మోడల్ ను బట్టి మారుతూ ఉంటుందని ప్రకటించింది. సంస్థపై అధిక ఇన్పుట్ ఖర్చుల ప్రభావాన్ని పాక్షికంగా ఆఫ్ సెట్ చేయడానికి ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని కంపెనీ వివరించింది. హీరో మోటోకార్ప్ ప్రపంచంలోనే అతి పెద్ద ద్విచక్ర వాహనాల తయారీదారు. మన భారతీయ ద్విచక్ర వాహన రంగంలో కూడా కీలకమైన ప్లేయర్ అని చెప్పొచ్చు. ఇక్కడ నుంచి అనేక విదేశీ మార్కెట్లకు బైక్ లను కంపెనీ ఎగుమతి చేస్తోంది. అయితే భారతదేశంలో భారీ ద్విచక్ర వాహన మార్కెట్ ఉన్నప్పటికీ, మే నెలలో హీరో మోటోకార్ప్ అమ్మకాలు ఏడు శాతం (సంవత్సర ప్రాతిపదికన) తగ్గి 479,450 యూనిట్లకు పడిపోయాయి. అదే 2023 మే నెలలో 508,309 యూనిట్లను కంపెనీ తయారు చేసింది. అయితే ఎగుమతుల విషయానికి వస్తే 2023 మేలో11,165 యూనిట్లు కాగా 2024 మేలో 18,673 యూనిట్లను ఎగుమతి చేసింది. దీంతో అక్కడ తగ్గిన పరిస్థితిని ఇక్కడ పూడ్చుకోగలిగింది.

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుభవార్త..




స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన నెట్‌వర్క్ విస్తరణ ప్రణాళికలో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా 400 శాఖలను తెరవాలని యోచిస్తోంది. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన ఎస్‌బీఐ గత ఆర్థిక సంవత్సరంలో 137 శాఖలను ప్రారంభించింది. ఇందులో 59 కొత్త గ్రామీణ శాఖలను ప్రారంభించారు. దీనికి సంబంధించి ఎస్‌బిఐ చైర్మన్ దినేష్ కుమార్ కారా మాట్లాడుతూ, "89 శాతం డిజిటల్ లావాదేవీలు, 98 శాతం లావాదేవీలు బ్రాంచ్ వెలుపల జరుగుతున్నాయని, బ్రాంచ్‌లు అవసరమా అని అడిగారని, అందుకు అవునని సమాధానం చెప్పినట్లు తెలిపారు. కొన్ని సేవలను శాఖ నుండి మాత్రమే అందించగలము.. అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి కొత్త బ్రాంచ్‌లను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది దాదాపు 400 బ్రాంచ్‌లను జోడించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. ఎస్‌బీఐ మార్చి 2024 నాటికి దేశవ్యాప్తంగా 22,542 శాఖలను కలిగి ఉంది. అయితే, ఎక్కడెక్కడ శాఖలు ప్రారంభిస్తారన్న ఖచ్చితమైన సమాచారం వెలువడలేదు. మార్చి 2024తో ముగిసిన సంవత్సరంలో ఎన్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌లో బ్యాంక్ రూ. 489.67 కోట్ల అదనపు మూలధనాన్ని చేకూర్చింది. తదనంతరం బ్యాంక్ షేరు 69.95 శాతం నుంచి 69.11 శాతానికి తగ్గింది. మార్చి 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ నికర లాభం 30.4 శాతం పెరిగి రూ.240 కోట్లకు చేరుకుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాన్-లైఫ్ అనుబంధ సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో రూ.184 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. మర్చంట్ అక్వైజిషన్ బిజినెస్‌లో ఉన్న ఎస్‌బీఐ పేమెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, 74 శాతం ఎస్‌బీఐ యాజమాన్యంలో ఉంది. మిగిలిన వాటా హిటాచీ పేమెంట్ సర్వీసెస్‌కి ఉంది. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన ఎస్‌బీఐ గత ఆర్థిక సంవత్సరంలో 137 శాఖలను ప్రారంభించింది.

# ఫ్లాట్‌గా ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు...!




**ముంబయి :** అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాల మధ్య దేశీయ స్టాక్ సూచీలు ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. ఉదయం 9:21 గంటల సమయంలో సెన్సెక్స్ 37 పాయింట్ల లాభంతో 78,090 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 18 పాయింట్లు పెరిగి 23,739 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.45 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో అల్ట్రాటెక్ సిమెంట్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎల్ అండ్ టీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, టీసీఎస్, నెస్లే ఇండియా, టాటా మోటార్స్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌యూఎల్, ఇన్ఫోసిస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎం అండ్ ఎం, టాటా స్టీల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, సన్‌ఫార్మా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, పవర్‌గ్రిడ్, టైటన్, ఎస్‌బీఐ, ఏషియన్ పెయింట్స్, మారుతీ, అదానీ పోర్ట్స్, రిలయన్స్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. అమెరికా మార్కెట్లు (%హ్ శీఏని వీఖతీనివ్ %) మంగళవారం మిశ్రమంగా ముగిశాయి. ఎన్విడియా స్టాక్ పుంజుకోవటంతో నాస్డాక్, ఎస్ అండ్ పీ 500 సూచీలు లాభపడ్డాయి. డోజోన్స్ నష్టాలను నమోదు చేసింది. నేడు ఆసియా-పసిఫిక్ సూచీలు సైతం మిశ్రమంగా ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 85.35 డాలర్ల వద్ద కొనసాగుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ.1,176 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.150 కోట్ల వాటాలను అమ్మేశారు. జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎం అండ్ ఎం, టాటా స్టీల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, సన్‌ఫార్మా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, పవర్‌గ్రిడ్, టైటన్, ఎస్‌బీఐ, ఏషియన్ పెయింట్స్, మారుతీ, అదానీ పోర్ట్స్, రిలయన్స్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి.

# శాం పిట్రోడాకు బాధ్యతలు..

# మోడీజీ ఆనాడే చెప్పారు: కిరణ్ రిజిజు



న్యూఢిల్లీ : వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే కాంగ్రెస్ నేత శాం పిట్రోడాకు పార్టీలో మళ్లీ కీలక బాధ్యతలు అప్పగించడం చర్చనీయాంశం అయింది. దీనిపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ, కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఇలా జరుగుతుందని ప్రధాని మోడీ ఆనాడే చెప్పారని గుర్తు చేశారు. "రూపు రేఖలను ఉద్దేశిస్తూ భారతీయులను అవమానపర్చిన రాహుల్ గాంధీ సలహాదారును (పిట్రోడా) మళ్లీ కీలక బాధ్యతల్లోకి తీసుకున్నారు. ఇది మమ్మల్ని ఆశ్చర్యపర్చలేదు. ఎందుకంటే ప్రధాని మోడీ దీన్ని ముందుగానే ఊహించారు. "అని రిజిజు రాసుకొచ్చారు. దీంతోపాటు ఓ ఇంటర్వ్యూలో మోడీ మాట్లాడుతున్న వీడియోను జత చేశారు. అటు బీజేపీ కూడా ఈ వీడియోను పోస్ట్ చేసింది. "కొన్నిసార్లు ఆ పార్టీ (కాంగ్రెస్‌ను ఉద్దేశిస్తూ) పక్కా ప్లాన్‌తో ఉంటుంది. వారి నేతలు సొంతంగా అలాంటి వ్యాఖ్యలు చేస్తారని నేను అనుకోను. ముందు వారితో అలా మాట్లాడిస్తారు. ఆ తర్వాత పార్టీ వారిని దూరం పెడుతుంది. కొన్నాళ్లకు మళ్లీ వారిని ప్రధాన కార్యకలాపాల్లోకి తీసుకొస్తారు. అమెరికా లోని వారి గురువు (పిట్రోడా) విషయం లోనూ ఇలాగే జరగనుంది. ఇప్పుడు ఆయన రాజీనామా చేశారు. కొన్ని రోజుల తరువాత మళ్లీ బాధ్యతలు అప్పగిస్తారు చూడండి..! కొత్త అంశాలను తెరపైకి తెచ్చి ప్రజలను గందరగోళానికి గురిచేసేందుకు , ప్రత్యర్థులను తప్పుదోవ పట్టించేందుకు ఆ పార్టీ చేస్తున్న కుట్రలివి" అని మోడీ ఆ వీడియోలో అన్నారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల సమయంలో పిట్రోడా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. తొలుత వారసత్వ పన్ను విధానం గురించి మాట్లాడిన ఆయన, ఆ తర్వాత భారతీయుల రూపురేఖలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. " మనది వైవిధ్యమైన దేశం. తూర్పున ఉన్న ప్రజలు చైనీయుల్లా, పశ్చిమవాసులు అరబ్బుల మాదిరిగా కనిపిస్తారు. ఇక ఉత్తరాది వాళ్లు శ్వేత జాతీయులుగా, దక్షిణాదివాళ్లు ఆఫ్రికన్ల మాదిరిగా ఉంటారు" అంటూ ఆయన చేసిన పోలికపై బీజేపీ తీవ్రస్థాయిలో మండిపడింది. ఈ క్రమం లోనే పిట్రోడా తన పదవికి రాజీనామా చేయగా, ఇప్పుడు మళ్లీ ఆయననే ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ఛైర్మన్‌గా నియమించడం గమనార్హం.

# పోలీస్ కస్టడీలో మేకప్ వేసుకున్న పవిత్రాగౌడ




కన్నడ నటుడు దర్శన్ అభిమాని రేణుకాస్వామి హత్య కేసులో అరెస్ట్ అయిన నటి పవిత్రాగౌడ పోలీస్ కస్టడీలో మేకప్ వేసుకోవడం , లిప్‌స్టిక్ రాసుకోవడం దుమారం రేపాయి. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో పోలీస్‌ల తీరుపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పోలీస్‌లు చర్యలు చేపట్టారు. రేణుకాస్వామి హత్య కేసులో విచారణ కోసం జూన్ 15న పవిత్రా గౌడను పోలీసులు బెంగళూరు లోని ఆమె నివాసానికి తీసుకెళ్లారు. ఆ సమయంలో ఆమె ముఖానికి మేకప్ వేసుకుని లిప్‌స్టిక్ రాసుకుంది. లోపలికి మామూలుగా వెళ్లిన ఆమె , ఆ తర్వాత పోలీస్ సిబ్బందితో కలిసి ఇంటి నుంచి బయటకు వస్తుండగా మేకప్‌తో నవ్వుతూ కనిపించింది. ఈ హత్యపై ఆమె ముఖంలో ఎలాంటి పశ్చాత్తాపం కన్పించకపోవడంతో పవిత్రపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే కస్టడీలో ఉంటుండగా ఆమె ఇలా చేయడం, పోలీస్‌లు ప్రేక్షక పాత్ర వహించడాన్ని తప్పు పట్టారు. " పవిత్ర ప్రతిరాత్రి తన ఇంటిలో ఉండడం అలవాటు. అలాగే ఇంటిలో మేకప్ బ్యాగ్‌ను ఉంచుకోవడం జరుగుతుండవచ్చు. మహిళా సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రతిరోజూ ఉదయం పవిత్ర ఇంటికి వెళ్లి ఎపి నగర్ పోలీస్‌స్టేషన్‌కు ఆమెను తీసుకువస్తోంది. ఆ సమయంలో పవిత్ర మేకప్‌ను గమనించిన మహిళా సబ్ ఇన్‌స్పెక్టర్ నటి ప్రవర్తనను అడ్డుకోవాల్సింది. కానీ అలా చేయకుండా నిర్లక్షం చేసినందుకు ఆ మహిళా ఎస్సైకి నోటీసులు జారీ చేసి వివరణ అడిగాం అని డీసీపీ (వెస్ట్ )గిరీష్ వెల్లడించారు.

మరోవైపు జైల్లో పవిత్రను ఆమె తల్లి, కుమార్తె కలిశారు. ఆ సమయంలో నటి పవిత్రా గౌడ కనీళ్లు పెట్టుకున్నట్టు పోలీస్ వర్గాలు తెలిపాయి . నటుడు దర్శన్ వ్యక్తిగత జీవితంలో పవిత్రా గౌడ చిచ్చుపెడుతోందంటూ ఆయన అభిమాని రేణుకాస్వామి సోషల్ మీడియాలో అసభ్యకర పోర్టు పెట్టడం, తరువాత అతడు హత్యకు గురికావడం, సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఇప్పటివరకు 17 మందిని పోలీస్‌లు అరెస్ట్ చేశారు. వీరిలో పవిత్రా గౌడను ఏ1, దర్శన్‌ను ఏ 2గా పేర్కొన్నారు. వీరిపై త్వరలో ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్నారు.

## అమవాస్య నాడు సూరజ్ రేవణ్ణ ఎర్రచీర కట్టుకొని...

# నల్లగాజులు వేసుకొని.. అలా




బెంగళూరు: ఓ యువకుడిపై ఎంఎల్‌సి సూరజ్ రేవణ్ణ అత్యాచార ఆరోపణల కేసులో విస్తుగొలిపే విషయాలు పోలీసుల విచారణలో వెలుగులోకి వస్తున్నాయి. ఓ యువకుడిపై అత్యాచారానికి పాల్పడిన ఆరోపణలపై సూరజ్ రేవణ్ణ అరెస్టైన విషయం తెలిసిందే. అమావాస్య రోజుల్లో సూరజ్ ఎర్రచీర కట్టుకొని, నల్లగాజులు ధరించేవాడని సిఐడి విచారణలో తేలింది. 2019 ఎన్నికల సమయంలో ఓ యువకుడికి అరకలగూడలో సూరజ్ పరిచయం కావడంతో తన ఫోన్ నంబర్ తీసుకొని విజిటింగ్ కార్డు ఇచ్చాడు. ఫోన్ లో సదరు యువకుడికి గుడ్ మార్నింగ్‌తో పాటు పలుమార్లు ప్రేమ చిహ్నాలు పంపించేవాడు. ఒక రోజు సూరజ్ తన ఫామ్‌హౌస్‌కు ఆ యువకుడిని పిలిపించుకొని కాళ్లు ఒత్తమని కోరాడు. అనంతరం సూరజ్ బెదిరించి తనపై అత్యాచారం చేశాడని సిఐడి అధికారులకు యువకుడు తెలిపాడు. ఎర్రచీర, నల్లగాజులు వేసుకున్న ఫోటోలు ఆయన ఫోన్ లో ఉన్నాయని సదరు యువకుడు పోలీసుల విచారణలో వెల్లడించారు. ఆ ఫోన్ కోసం పోలీసులు వెతుకుతున్నారు. 2018లో సాగరిక అనే అమ్మాయిని సూరజ్ పెళ్లి చేసుకున్నాడు. భార్యను అసహజ లైంగిక కార్యకలాపాలు చేయాలని సూరజ్ బలవంతం చేశాడు. దీంతో భార్య అతడి నుంచి విడాకులు తీసుకుందని న్యాయవాది కుమార్ ఎ పాటిల్ తెలిపారు. పెళ్లి జరిగిన కొన్ని నెలల దంపతులు విడాకులు తీసుకున్నట్టు సమాచారం. పలువురు మహిళలపై లైంగిక దాడి చేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న జెడిఎస్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణ అరెస్టు ఐనా విషయం తెలిసిందే.

## 'నోటీసులకు జవాబివ్వకముందే ప్రెస్‌మీట్ ఎలా పెట్టారు'



హైదరాబాద్: విద్యుత్ విచారణ కమిషన్ రద్దు చేయాలని బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ వేసిన పిటిషన్‌పై విచారణను హైకోర్టు రేపటికి వాయిదా వేసింది. విద్యుత్ విచారణ కమిషన్‌పై కెసిఆర్ వేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. విద్యుత్ కమిషన్ తీరు నిబంధనలకు విరుద్ధంగా ఉందని కెసిఆర్ న్యాయవాది కోర్టుకు తెలిపారు. విద్యుత్ కమిషన్ తీరు నిబంధనలకు విరుద్ధంగా ఉందని, జస్టిస్ నరసింహారెడ్డి ఏకపక్షంగా ప్రెస్‌మీట్ పెట్టారని, ప్రెస్‌మీట్ నిర్వహణ సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా ఉందని, నోటీసులకు జవాబివ్వకముందే ఎలా ప్రెస్‌మీట్ పెట్టారని కెసిఆర్ తరపు న్యాయవాది ప్రశ్నించారు.

## పోక్సో కేసులో ఎడియూరప్పపై చార్జిషీట్ దాఖలు



బెంగళూరు: కర్నాటక మాజీ ముఖ్యమంత్రి బిఎస్ ఎడియూరప్పపై నమోదైన లైంగిక దాడి ఆరోపణలను దర్యాప్తు చేస్తున్న కర్నాటక సిఐడి గురువారం పోక్సో కేసులను విచారించే ప్రత్యేక కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. బిజెపి సీనియర్ నాయకుడు ఎడియూరప్పపై ఈ ఏడాది మార్చిలో ఇక్కడి సదాశివనగర్ పోలీసు స్టేషన్‌లో లైంగిక దాడి కేసు నమోదైన తర్వాత ఈ కేసును రాష్ట్ర డిజిపి అలోక్ మోహన్ సిఐడికి బదిలీ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎడియూరప్ప డాలర్స్ కాలనీలోని ఆయన నివాసంలో తన 17 ఏళ్ల కుమార్తెపై లైంగిక దాడి జరిపినట్లు ఒక 54 ఏళ్ల మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఆరోపణలను ఖండించిన ఎడియూరప్ప తనపై కుట్రలకు పాల్పడుతున్న వారికి ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారని ఆయన చెప్పారు. ఎడియూరప్ప ఆరోపణలు చేసిన ఆ మహిళ గత నెల ఇక్కడి ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో లంగ్ క్యాన్సర్‌తో మరణించింది.

# విద్యుత్ కమిషన్ పై హైకోర్టులో కెసిఆర్ రిట్...



హైదరాబాద్: విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్ వేసిన రిట్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు గురువారం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా జ్యుడిషియల్ కమిషన్ ఎంక్వైరీ చేస్తే తప్పేంటని పిటిషనర్ తరఫు న్యాయవాదిని హైకోర్టు ప్రశ్నించింది. ఎంక్వైరీ రిపోర్ట్ వచ్చిన తర్వాత దాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టాక.. దానిపై చర్చించవచ్చు కదా అని కోర్టు పేర్కొంది. అయితే.. ఈఆర్సీ ఇచ్చిన తీర్పు ప్రకారమే ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలు చేశామన్న పిటిషనర్ తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. ఈఆర్సీ ఇచ్చిన తీర్పులపై జ్యుడిషియల్ కమిషన్ వేసి ఎంక్వైరీ చేయకూడదని తెలిసినా.. కమిషన్ వేశారని కోర్టుకు దృష్టికి తెచ్చారు. అలాగే మాజీ సీఎం కేసీఆర్‌ను ఈనెల 15లోపు రిప్లై ఇవ్వాలని జ్యుడిషియల్ కమిషన్ నోటీసులు పంపిందని చెప్పారు. కేసీఆర్ నోటీసులకు రిప్లై ఇచ్చేలోపే ఈనెల 11న జస్టిస్ నర్సింహారెడ్డి ప్రెస్ మీట్ పెట్టి గత ప్రభుత్వం తప్పులు చేసినట్లు తెలిపారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. కేసీఆర్‌ను టార్గెట్ చేస్తున్నట్లుగా ప్రెస్ మీట్‌లో జస్టిస్ నర్సింహారెడ్డి మాట్లాడారని, . భద్రాద్రి ప్రాజెక్ట్ సబ్ క్రిటికల్ ప్రాజెక్ట్ కింద నిర్మాణం చేశామని తప్పుబడుతున్నారు. దేశ వ్యాప్తంగా చాలా ప్రాజెక్టులు సబ్ క్రిటికల్ మోడ్‌లోనే నిర్మించారని కోర్టుకు తెలిపారు. పిటిషన్ర్ తరఫు న్యాయవాది వాదనలు విన్న హైకోర్టు ఈ పిటిషన్‌పై విచారణను రేపటి కి వాయిదా వేసింది.

# నూతన చట్టాలపై అవగాహన ఉండాలి: సీపీ శ్రీనివాస్



గోదావరిఖని: దేశంలోని నూతన చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం- 2023పై పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లోని పోలీస్ అధికారులు, సిబ్బందికి నెల రోజులపాటు నిర్వహించిన శిక్షణా తరగతులు గురువారంతో ముగిశాయి. అడిషనల్ డీసీపీ రాజు ఆధ్వర్యంలో కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్ హాజరై అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. జూలై 1 నుంచి దేశవ్యాప్తంగా బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్ చట్టాలు అమలులోకి వస్తున్నాయన్నారు. ప్రతీ పోలీస్ అధికారి, సిబ్బందికి కొత్త చట్టాలపై అవగాహన ఉండాలనే ఉద్దేశంతో నెలరోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహించామని తెలిపారు. కొత్త చట్టాలు అమలు జరిగిన వెంటనే ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధి విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు, సిబ్బంది కొత్త చట్టాలను నేర్చుకొని అవగాహన పెంచుకోవాలని సూచించారు. కమిషనరేట్ వ్యాప్తంగా నూతన చట్టాలపై పోలీసు అధికారులు, సిబ్బందికి శిక్షణా తరగతులను నిర్వహించి, శిక్షణా తరగతుల నిర్వహణలో ఎలాంటి సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేసిన అధికారులను అభినందించారు. నెల రోజులపాటు సమయపాలన పాటిస్తూ అందరికీ అర్థమయ్యేలా తరగతులు బోధించిన ఏసీపీ మల్లారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఎస్ఐలు రాజేష్, వినీత, సంతోష్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ పి.వంశీకృష్ణ, బి.శ్రీనివాస్, కే రాము, ఏ సంతోష్, కే.శ్రీనివాస్, కానిస్టేబుల్ కే తిరుపతి, ఎన్.శ్రీనివాస్ లను సీపీ ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్స్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఎస్ఐలు రాజేష్, వినీతలు పాల్గొన్నారు.

## అమర్ నాథ్ యాత్రలో...

# చేయాల్సినవి, చేయకూడనివి

శ్రీనగర్: దక్షిణ కశ్మీర్ లోని అమర్ నాథ్ గుహకు అమర్ నాథ్ యాత్ర జూన్ 29 నుంచి 19 ఆగస్టు 2024 వరకు జరుగనున్నది. ఈ యాత్ర చేయడానికి భక్తులు, సాధువులు, సాధ్వీలు వేచి ఉన్నారు. 52 రోజుల ఈ అమర్ నాథ్ యాత్ర లో పాల్గొనే పవిత్ర యాత్రికులను జమ్మూకశ్మీర్ ప్రభుత్వం గురువారం స్వాగతం పలికింది.



అమర్ నాథ్ యాత్ర సుదూరంగా ఉండే లిడర్ లోయలో ఉంటుంది. శివుడు ఉండే అమర్ నాథ్ గుహకు రెండు దారులు ఉన్నాయి. ఒకటి అనంత్ నాగ్ లోని నున్వన్-పహల్గామ్ రూట్ అయితే, రెండోది గందెర్బల్ లో ఉండే ఎత్తైన బల్తల్ రూట్. ఈ బల్తల్ రూట్ షార్ట్ రూట్ అయినప్పటికీ చాలా ఎత్తుగా ఉంటుంది.

**అమర్ నాథ్ యాత్రలో పాల్గొనేవారు చేయాల్సినవి:**

తమ ఆర్ఎఫ్ఐడి కార్డులను జమ్మూకశ్మీర్ లోని నిర్ధారిత ప్రదేశంలో యాత్ర కంటే ముందే పొందాల్సి ఉంటుంది.

యాత్రలో ఎల్లప్పుడూ ఎస్ఎఎస్ బి జారీచేసిన ఆర్ఎఫ్ఐడి కార్డులను తప్పనిసరి ధరించాలి.

యాత్రలో సౌఖ్యంగా ఉండే దుస్తులు ధరించాలి.

యాత్రికులు ట్రెక్కింగ్ షూస్ ధరించాలి.

యాత్రికులు పైకి ఎక్కుతున్నప్పుడు మెల్లగా ఎక్కాలి. మధ్యమధ్యలో విశ్రమించాలి.

శరీరంలో తేమ పాళ్లు (హైడ్రేటెడ్) ఉండేందుకు తగినంత నీరు త్రాగాలి.

ఊపిరి సరిగా ఆడకపోయినా, అసౌఖర్యంగా ఫీల్ అయినా దగ్గరిలోని వైద్య సదుపాయాన్ని సంప్రదించాలి. వీలయితే దిగువకు (లోయర్ అల్టిట్యూడ్) దిగాలి.

**యాత్రికులు చేయకూడనివి:**

ఆర్ఎఫ్ఐడి కార్డు లేకుండా ఏ యాత్రికుడు యాత్ర ప్రాంతంలోకి ప్రవేశించరాదు.

యాత్రికులు తమకు చేతకాక పోయినా శ్రమించకూడదు. వీలయితే మార్గమధ్యంలో తరచూ విరామం, విశ్రాంతి తీసుకోవాలి.

యాత్రికులు దారిలో(ట్రెక్కింగ్ రూట్ లో) చెత్తాచెదారం వేయకూడదు. పరిసరాలను కలుషితం చేయకూడదు.

యాత్రికులు ఖాళీ కడుపుతో(తినకుండా) యాత్ర చేయొద్దు.

యాత్రికులు మత్తుపానీయాలు, పొగత్రాగడం, కాఫీలు వంటివి త్రాగడం చేయకూడదు.

యాత్రికులు షార్ట్ కట్ రూట్ లను ఎంచుకోరాదు. 'డేంజర్ జోన్' సైనేజ్ లు గమనించాలి.

**స్పాట్ రిజిస్ట్రేషన్:**

అడ్మినిస్ట్రేషన్ గురువారం నుంచే భక్తుల స్పాట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలెట్టారు.

యాత్రికులు రిజిస్ట్రేషన్ సెంటర్ లలో తమ పేరు నమోదు చేయించుకోవాలి. ముఖ్యంగా ఇంకా రిజిస్ట్రేషన్ చేసుకోనివారు.

సాధువుల రిజిస్ట్రేషన్ కోసం పురానీ మండీలోని రామ్ టెంపుల్ కాంప్లెక్స్ లో ప్రత్యేక రిజిస్ట్రేషన్ క్యాంప్ తెరిచారు.

జమ్మూలోని రిజిస్ట్రేషన్ సెంటర్లలో రోజుకు 600 మందినే రిజిస్ట్రేషన్ చేసుకుంటారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com